తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
6 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 141
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## రాహుల్ మాట ప్రకారం కులగణన

- సామాజికన్యాయం రాహుల్ ఆశయం
- కులగణన సదస్సులో సిఎం రేవంత్ వ్యాఖ్య

తరంగాలు హైదరాబాద్,
భారత్ జోడో యాత్ర ఎంతో మందిని కదిలించిందని కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. ఇందిరా గాంధీ

-మిగతా 2 లో

## తెలంగాణ కులగణన
# దేశానికే ఆదర్శం

- కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం
- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది
- కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా
- కులగణన పేరు చెబితేనే ప్రధాని మోడీ విమర్శలు
- హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు

హైదరాబాద్,తరంగాలు
కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన

-మిగతా 2 లో







## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విజన్ 2025 పేరుతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన

మంత్రిపొంగులేటి కీలక ప్రకటన

హైదరాబాద్,
మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, ఆధునిక టెక్నాలజీని కూడా జోడించి వరంగల్ నగరాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్

-మిగతా 2 లో

## సమగ్ర కుటుంబ సర్వేకు
# సర్వం సిద్ధం



- రాష్ట్రంలో మరోమారు సమగ్రసర్వే
- నేటి నుంచే వివరాల సేకరణకు రంగం సిద్ధం
- ఆస్తులు అప్పులు మొదలు కుటుంబ వివరాల సేకరణ
- వివరాలన్నీ గోప్యంగా కంప్యూటరీకరణకు చర్యలు

తరంగాలు హైదరాబాద్,
రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను

-మిగతా 2 లో



## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

అన్ని ఆస్తులను సమాజ ఆస్తులుగా గుర్తించలేం

సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రక తీర్పు

న్యూఢిల్లీ,
ఏకపక్షంగా వ్యక్తుల ఆస్తులను స్వాధీనంచేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని, ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని

-మిగతా 2 లో



## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ,
పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు

-మిగతా 3 లో

## సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ



- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- పవర్ ప్రాజెక్ట్ పేరుతో 400 ఎకరాల అటవీభూముల స్వాధీనం
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ భరోసా

తరంగాలు నరసరావుపేట,
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ భూములకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మంగళవారం పల్నాడు జిల్లాలోని మాచవరం మండలం.. వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల్లోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను ఆయన పరిశీలించారు.

-మిగతా 2 లో



## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

- ఏడునెలల్లో 600 మందికిఫుడ్ పాయిజనింగ్
- గురకుల పాఠశాలల్లో కనీస వసతులు మృగ్యం
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

తరంగాలు హైదరాబాద్,
ఇప్పటి వరకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 36 మంది విద్యార్థుల మరణాలు అంటే చిన్న విషయం కాదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. దాదాపు 600 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారని.. అంతేకాకుండా పాములు, ఎలుకల కాట్లకు గురవుతున్నారన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల బాలికలను హరీష్‌రావు మంగళవారం పరామర్శించారు. కొమరం భీం జిల్లా

-మిగతా 2 లో



## ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

- కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన
- ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,
మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది.

-మిగతా 2లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శంగా

(మొదటి తరువాయి)

ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చువచ్చు.. దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సిఉందన్నారు. కులగణనతో అభివృద్ధి , రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్‌సీ, ఎస్‌టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు సర్వం సిద్ధం

(మొదటి తరువాయి)

నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయంసహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.సర్వే సమయంలో గణకులు కుటుంబాల నుంచి స్పష్టమైన సమాచారాన్ని తీసుకోవాలి. ప్రతి ఇంట్లో నివసించే కుటుంబసభ్యుల సంఖ్య తీసుకోవాలి. సర్వే ఫారంలో ఇంటి నంబరు, యజమాని పేరు వంటి వివరాలు నమోదు చేయాలి. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించాలి. సర్వే చేసిన తర్వాత ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేయాలి. ఈ ప్రక్రియ చాలా కీలకం. డేటాఎంట్రీ సమర్థంగా నిర్వహిస్తేనే విశ్లేషణ కచ్చితత్వం సాధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతిరోజూ గణకులు తీసుకువచ్చిన వివరాల్ని నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు.

## సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ

(మొదటి తరువాయి)

అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ హయాంలో ఈ సరస్వతి పవర్ ప్రాజెక్ట్ తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూములుంటే.. వాటిని రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. 2009లో ఈ భూములను 30 ఏళ్లకు లీజుకు తీసుకుని.. మళ్లీ వాటిని 50 ఏళ్లకు పెంచారని చెప్పారు. తాము పరిశ్రమ ఏర్పాటు చేసి.. అందులో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. ఈ భూములు విక్రయించేలా నాటి పెద్దలు నమ్మబలికారన్నారు. ఇష్టం లేకున్నా.. ఈ భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకు వచ్చారని వివరించారు. అందుకోసం ప్రజలు, రైతులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చారన్నారు. క్రమంలో పెట్రోల్ బాంబులు వేసి వారిని భయపెట్టారని గుర్తు చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వేధించి వేధించి చంపేశారన్నారు. ఫర్నిచర్‌పై కోడెలను వేధించిన వ్యక్తి.. ఎ÷-లాంట్ పేరుతో భూములు లాక్కున్నారంటూ వైఎస్ జగన్‌పై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఎస్సీ కుటుంబాలకు చెందిన 24 ఎకరాల భూమిని భయపెట్టి మరీ తీసుకున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు.

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

(మొదటి తరువాయి)

వాంకిడి మండల గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్‌తో 60 మంది బాలికలు అస్వస్థతకు గురవగా.. వారిలో ముగ్గురు విద్యార్థినిల పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న విద్యార్థినిల్లో ఒకరు వెంటీలేటర్‌పై చావుబతుకుల మధ్య కొట్టమిట్టాడుతున్నారని అన్నారు. ధైర్యంగా ఉండాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు చెప్పానన్నారు. గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారిపోయాయని మండిపడ్డారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలన కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయన్నారు. ఇటీవలనే మెదక్ హవేలీ ఘన్ పూర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చిందన్నారు.

## ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

(మొదటి తరువాయి)

దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకొలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకొలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు.

## రాహుల్ మాట ప్రకారం కులగణన

(మొదటి తరువాయి)

'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాహుల్ సామాజిక న్యాయం పేరుతో ఇచ్చిన పిలుపుతో ముందుకు కదులుతున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళ్తున్నామని, కులగణన చేసి తెలంగాణ దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు-3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్- 2774 (8.8శాతం), ఓబీసీలు-17,921(57.11శాతం), ఎస్సీలు-4828 (15.3శాతం), ఎస్టీలు-2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు.

## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

(మొదటి తరువాయి)

కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించొచ్చా అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే.. ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. 1950లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయీకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ.. చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

ఒడ్డి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి కోసం కీలక ప్రకటన చేశారు. విజన్-2025 పేరుతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా, వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి, నగర అభివృద్ధిపై చాలా కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. వరంగల్‌ను తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని మా లక్ష్యం. మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం, అని మంత్రి చెప్పారు. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం, నగర అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని, మొదటి ప్రాధాన్యతగా విమానాశ్రయ నిర్మాణానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఈ ప్రకటనతో వరంగల్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. వరంగల్ ప్రజలకు మంత్రి కొండా సురేఖ తీపి కబురు అందించారు. వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తానన్నారు మంత్రి సురేఖ. అత్యుత్తమ నగరంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి పునరుద్ఘా టించారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ఎ÷-లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.

## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

వెల్లడించారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝూర్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కివేసి..దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.

# చట్టం అక్రమార్కుల చుట్టామా...?



-అక్రమ పట్టా నిందితులపై చర్యలేవి...?
-నెలలు గడుస్తున్నా అక్రమ పట్టాల కేసులో చర్యలు శూన్యం ....
-యజమాని బతికుండగానే చనిపోయినట్టు ధ్రువీకరణ..
-భూమిని ఇతరులకు పట్టాచేసి బదిలీ పై వెళ్లిన తహసీల్దార్..
-పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.. కానరాని శాఖాపర చర్యలు..
-కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన రైతుకి కొంత ఊరట...
-25 గుంటల భూమి మా పేరు పై చేశారు.ఇంకా ఒక ఎకరం భూమి మా పేరుపై చేయాల్సి ఉంది.
-బాధిత రైతు ఆవేదన

తరంగాలు/పర్వతగి:
మనిషి బతికుండగానే చనిపోయినట్లు ధృవీకరణ పత్రాలు సృష్టించి ఆయన భూమిని ఇతరులకు బదలాయించారు.దర్జాగా పట్టాలు చేసి అందినకాడికి దండుకున్నారు.ఆలస్యంగా తెలుసుకున్న భూ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేశారు.ఏకంగా తహసీల్దారే ఇలాంటి చర్యకు ఒడిగట్టినా శాఖాపరమైన చర్యలు శూన్యం.తహసీల్దార్ చొరవతోనే ఇదంతా జరిగిందని స్పష్టంగా అర్థమవుతున్నా చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు కాలయాపన చేస్తున్నారు. అయితే ఈ ఒక్క డీల్ తో లక్షల్లో చేతులు మారాయని చర్చ జరుగుతుండగా,సదరు తహసీల్దార్ హయాంలో ఇలాంటి ఘటనలు మరెన్ని జరిగాయోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

-ఒక్క అఫిడవిట్ ఆధారంగా పట్టా చేశారు..
మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి బతికుండగానే చనిపోయాడని ధృవీకరణ చేసి మరీ అతని భూమిని ఇతరులకు బదలాయించారు. ఒకవేళ రైతు మృతి చెందితే అతనికి సంబంధించిన భూమిని వారసులకు బదిలీ చేయాలంటే రైతు మరణ ధ్రువీకరణ,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం,ఒరిజినల్ పట్టా దార్ పాసుబుక్ అవసరం.కానీ ఇక్కడ అవేవీ లేకుండానే కేవలం రెండు పేజీల లాయర్ అఫిడవిట్ ఆధారంగా ఏకంగా ఎకరం 25 గుంటల భూమిని ఇతరులకు అక్రమంగా పట్టాచేశారు. కొందరు దళారుల ప్రోద్భలంతో లక్షలు చేతులు మారడంతో పట్టాలు మారాయని మండలం మొత్తం కోడైకూస్తోంది.

-బాధిత రైతు ఫిర్యాదుతో కేసు నమోదు..
రుణమాఫీకి సంబంధించి తనకు ఎలాంటి సమాచారం అందకపోవడంతో తాను రుణం తీసుకున్న బ్యాంకుకు వెళ్లి సదరు రైతు ఆరా తీశాడు.దీంతో బ్యాంకు అధికారులు అతడి పేరుపై భూమి లేదని,ఇతరులకు విక్రయించినట్టు రికార్డుల్లో ఉందని చెప్పడంతో ఒక్కసారిగా సల్లచెమటలు పుట్టి కూర్చుండిపోయాడు. అంతరం వెంటనే రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి తనకు చెందిన పత్రాలతో పర్వతగిరి తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి అరాదీశారు. తాను బతికుండగానే చనిపోయినట్టు ధ్రువీకరరించి,పేపర్లు సృష్టించి తన భూమి తనకు తెలియకుండానే అధికారులు ఇతరులకు పట్టా చేశారని తెలుసుకుని పోలీసులతో పాటు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు.దీంతో పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

-కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన రైతుకి కొంత ఊరట....
మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య కు కొంత ఊరట లభించింది.తహసిల్దార్ వెంకటస్వామి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టి బాధిత రైతుకు 25 గంటల భూమిని రికార్డుల్లో ఎక్కించి పట్టాలో నమోదు చేయించారు.అట్టి పత్రాలను రైతు మల్లయ్య కు అందించారు.దీంతో మల్లయ్య అతని కుమారుడు సంతోషాన్ని వెలిబుచ్చారు. కొందరు చేసిన తప్పిదం వల్ల పట్టా మార్పిడి జరిగిందని దీంతో రైతు మల్లయ్య నష్టపోవద్దని త్వరితగతిన విచారణ చేపట్టి 25 గుంటల భూమిని రికార్డులోకి ఎక్కించి రైతు మల్లయ్య పట్టాదారు పాసుబుక్కుల్లోకి ఎక్కించినట్లు తహసిల్దార్ వివరించారు. మిగతా భూమిని కూడా త్వరలోనే ఎక్కించి రైతుకు న్యాయం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కానీ దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఒక ఎకరం భూమి మాపేరు మీద చేయలేదని బాధిత రైతు ఆవేదన వ్యక్తంచేశారు.

-చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు..
బతికున్న మనిషిని చనిపోయాడని ధ్రువీకరించి అతని భూమిని ఇతరులకు పట్టా చేసిన తహసీల్దార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజలకు పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆక్రమంగా పట్టా చేసిన తహసీల్దార్ ఇతర మండలానికి బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన కొన్ని నెలలకు విషయం వెలుగులోకి వచ్చింది.రైతు ఫిర్యాదుతో స్టేషన్లో కేసు నమోదైంది కానీ, ఇది జరిగి రెండు నెలలు గడుస్తున్నా రెవెన్యూ,పోలీస్ ఉన్నతాధికారుల వైపు నుంచి ఎలాంటి శాఖాపరమైన చర్యలు కనబడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సదరు తహసీల్దార్ హైదరాబాద్ స్థాయిలో పలువురు అధికారులను ప్రభావితం చేసి దర్జాగా తన విధులు నిర్వర్తిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆ తహసీల్దార్ హయాంలో మరెన్ని అక్రమాలకు పాల్పడ్డారోనని మండలంలో చర్చ సాగుతోంది.ఎప్పుడు ఏ రైతును బతికుండగానే చనిపోయినట్టు సృష్టించారన్న ఘటన బయటికి వస్తుందోనని రైతులు ఆందోళనలో ఉన్నారు ఇప్పటికైనా ఇలాంటి అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోని,అక్రమ అధికారులు,అక్రమాలకు పాల్పడుతున్న వారికి చరమగీతం పాడాలని ప్రజలు,రైతులు,మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి...



తరంగాలు ప్రతినిధి/ రాయపర్తి
రాయపర్తి మండలం జింకురాం తండా కు చెందిన బాధావత్ మంగ్య నాయక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి నేనున్నానని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఆ కుటుంబానికి మాజీ సర్పంచ్ గూగుల్ సుందర్ నాయక్,భాను ధూమ్ సింగ్ నాయక్ చేతుల మీదుగా నిత్య అవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కి బాజావత్ మంగ్య నాయక్ కుటుంబ సభ్యులు రుణపడి ఉంటారని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ నాయక్ రాథోడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్ మహమ్మద్ యూసుఫ్, గూగుల్ జగన్, బిక్య, అనిల్, సురేష్ ,సోములు టీ క్యా ,నరసింహ ,తండా పెద్దలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఐటి వరంగల్ "టెక్నోజియాన్"

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
ఎన్ఐటి వరంగల్ "టెక్నోజియాన్" వార్షిక టెక్నికల్ ఫెస్టివల్ 2024 నవంబర్ 8 నుండి 10 వరకు నిర్వహించబడుతుంది. 2006లో స్థాపించబడిన టెక్నోజియాన్ సాంకేతిక పురోగతిని పెంపొందించడంలో, యువకులకు వేదికను అందించడంలో ముందంజలో ఉంది. ఈ ఈవెంట్ టీజర్ను మంగళవారం సాయంత్రం ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి విడుదల చేశారు. ఈ సంవత్సరం డిపార్ట్మెంట్ సొసైటీలు, క్లబ్ ల ద్వారా 50కి పైగా ఈవెంట్లు నిర్వహించబడతాయి. కీనోట్ సెషన్లు,స్పాట్ లైట్ ఈవెంట్లు ఉంటాయి. టెక్నోజియాన్ హాజరు కావడానికి https://technozion.nitw.ac.in ద్వారా చేసుకోవచ్చు. ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గోకుల్ సధర్ సమ్మేళనంను విజయవంతం చేయండి

-మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
నేడు హనుమకొండ నగరంలో జరిగే గోకుల్ సధర్ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్,62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నేత బంక సంపత్ యాదవుల సంయుక్తంగా పిలుపునిచ్చారు.హనుమకొండ గోకుల్ నగర్ జంక్షన్ పరిధిలోని ఎంఆర్ సిబి బ్యాంకెట్ హాల్ లో బంక సంపత్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 6 తేదీన సాయంత్రం హనుమకొండలోని గోకుల్ నగర్ ఓల్డ్ బస్ డిపో రోడ్డు పక్కన గోకుల్ సధర్ సమ్మేళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగు తుందన్నారు. యావత్ తెలంగాణ యాదవ ప్రతిష్టాత్మక సధర్ సమ్మేళనం రాజకీయం,కుల మతాలకు అతీతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సధర్ సమ్మేళనం కార్యక్రమాన్ని వరంగల్ నగరం లో మొదటి సరిగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఎంపీ అనిల్ యాదవ్,లడ్డు యాదవ్,సినీ ప్రముఖులు,పలువురు హాజర వుతారన్నారు. ఈ కార్యక్రమం లో యాదవ సంస్కృతి,ఆటలు,



పాటలు,నృత్యాలు ఉంటాయని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.ప్రతి సంవత్సరం సధర్ సమ్మేళనం కార్యక్రమా న్ని రెట్టింపు చేస్తామని అన్ని జిల్లాల నుండి పెద్ద ఎత్తున హాజరై ఈ యొక్క కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జక్కుల రవీందర్ యాదవ్,షైన్ కాలేజీ గ్రూప్స్ చైర్మన్ మూగల కుమార్ యాదవ్,గర్రబోయిన రాజయ్య యాదవ్,చల్ల రాజు యాదవ్, వెంకన్న యాదవ్,బొంగు రాజు యాదవ్,బంక సతీష్ యాదవ్, ఎల్లవుల సతీష్ యాదవ్,బుట్టి శ్యామ్ యాదవ్,రాజేందర్ యాదవ్,సిద్ది రాజ్ యాదవ్, వేల్పుల బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన



-సిఐ చంద్రమోహన్....

తరంగాలు / చెన్నారావుపేట
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల పరిధిలోని చెన్నారావుపేట,ఉప్పరపల్లి కోనాపురం గ్రామాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కొనుగోలు కేంద్రాలను నెక్కొండ సిఐ చంద్రమోహన్ సందర్శించి, పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సీఐ సూచించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట ఎస్సై తదితరులు ఉన్నారు.



# అధిక సాంద్రత ప్రత్తి సాగు- క్షేత్ర దినోత్సవం.






## -అదిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి...

**రఘునాథపల్లి/ తరంగాలు**
ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలంలోని కన్నాయిపల్లి గ్రామంలో కేంద్రీయ ప్రత్తి పరిశోధన సంస్థ ప్రాజెక్ట్ లో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు చేస్తున్న శేరి సోమిరెడ్డి చేనులో క్షేత్ర దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమములో, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్ కుమార్ మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం మరియు ప్రాజెక్టు వివరాలను రైతులకు అందించారు. అదిక సాంద్రత పద్ధతిలో రైతులు ఎకరానికి 12 నుండి 14 క్వింటాళ్ల దిగుబడి పొందారన్నారు. ఈ పద్ధతిలో ఒకేసారి ప్రత్తి ఏరడం వల్ల గులాబి రంగు కాయ తొలిచే పురుగు వల్ల నష్టం ఉండదన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, వసంత సుగుణ మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తి పంట కోత తరువాత ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తద్వారా పంట మార్పిడి చేయడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని వివరించారు. ఆ తరువాత వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి ప్రత్తిలో వాడాల్సిన ఎరువులకు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రైవేటు విత్తన సంస్థల ప్రతినిధులు- డాక్టర్ అన్వేష ( గర్దా కెమికల్స్) మరియు జగదీష్, సంపత్ (క్రిస్టల్ సీడ్స్) రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తదుపరి అధిక సాంద్రత ప్రత్తి పంటను సందర్శించి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ వేణు, కన్నాయిపల్లి గ్రామ అభ్యుదయ రైతులు యాదగిరి, సోమి రెడ్డి, మదార్, బిక్షపతి, మరియు గబ్బేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మూసి పాదయాత్ర సమావేశ స్థల పరిశీలన

**తరంగాలు ప్రతినిది/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామం వద్ద గల మూసి కాలువ పునరుజ్జీవనంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నవంబర్ 8న మూసి కాల్వ నుండి పాదయాత్ర ప్రారంభించి మూసి ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా మూసి పునర్జీవనానికి మూసి పరిశీలన మూసి ప్రాంతాలలో గలకులవృత్తిదారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.మూసి కాలువ ప్రక్షాళనలో భాగంగా మూసి కాల్వ పునర్జీవనం కోసం కావలసిన వనరులను వసతులను సమీక్షించడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి సంగం వద్ద గల మూసి వాగు నుండి పాదయాత్ర సాగిస్తారని ఆయన తెలిపారు.ఈ పాదయాత్ర సమావేశానికి కావలసిన స్థల పరిశీలన కోసం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి రాజేష్ చంద్ర, ఎస్పై యుగంధర్ గౌడ్ అధికారులు తదితరులు స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి సీనియర్ నాయకులు బద్ధం సంజీవరెడ్డి, బత్తిని సహదేవ్, గరిసే రవి,కాసుల వెంకన్న,గంగాపురం సతీష్,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎర్ర ఎల్లయ్య అనారోగ్యంతో మరణించారని సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి టీముని పంపించి ఆ కుటుంబ సభ్యులకి వారి యొక్క కుమారుడు ఎర్ర నరసింహాకి ఏ జే ఆర్ సేవ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెల్వర్తిగ్రామ ప్రజలు,యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వృద్ధురాలు మృతి



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
అనారోగ్య కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్న సంఘటన విలేజ్ కేసముద్రం చైతన్య నగర్ కాలనీలో చోటు చేసుకుంది. కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో కేసముద్రం విలేజ్,చైతన్య నగర్ కాలనికి చెందిన కొమ్ము ముత్తమ్మ (63) అను వ్యక్తి అస్తమా,అనారోగ్యంతో బాధపడుచు ఇంట్లో పురుగుల మందు త్రాగగా,చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతు అర్ధరాత్రి చనిపోయారు. కాగా తన కొడుకు అనిల్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్సై తెలిపారు.

# దళిత క్రైస్తవులకు దళిత హోదా ఇవ్వాలి







## -మోసెస్ ఆనంద్ కుమార్

**తరంగాలు ప్రతినిధి/ హన్మకొండ :**
హనుమకొండ సిబిసి చర్చి లో దళిత క్రైస్తవులకు దళిత హోదా అనే అంశంపై తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వాహంచిన అవగాహన సదస్సు లో క్రైస్తవ మత పెద్దలు,లీడర్స్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం వరంగల్ మేత్రాణులు డా. ఉడుమల బాల పీటదిపతి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాఖ్య జనరల్ సెక్రటరీ అశోక్ కుమార్,ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోసెస్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోసెస్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు,ఇతర దళితుల తోపాటు సమానమైన హక్కులను వర్తింపజేయాలని అన్నారు. లేని పక్షాన ప్రాథమిక హక్కుల ఉల్లంఘన అవుతుందని అనేకమైనా సుప్రీం కోర్టు తీర్పులను బట్టి ఉదాహరణగా తెలియజేశారు.ఆ ప్రకారం గానే ఇప్పటి వరకు ప్రభుత్వం నియమించిన ఆరు కమిషన్లు కూడా దళిత క్రైస్తవులకు అనుకూలంగానే తమ నివేదికను సమర్పించినట్లు వివరణలు తెలయచేశారు. ఈ కుల వివక్షత భారతదేశంలోనే కాకుండా అమెరికాలో కూడా భారతీయుల మధ్య పాకిందని ఒక సంఘటన ద్వారా తెలియజేసారు. ఇందుకు అక్కడ ఫెడరల్ కోర్టు వివక్షణ చూపిన వారిపై చర్యలు తీసుకోవాలని తీర్పు ఇచ్చింది. ఈ విషయాల గూర్చి కూలంకుషంగా వివరించారు. భవిష్యత్తు కార్యాచరణ కొరకు కోర్ కమిటీని నియమించి వారికీ అన్ని విధాలా అండదండలుగా తమ సహాయ,సహాకారాలు అందిస్తామని, దళిత సంఘాల అభ్యునతి కోసం పాటుపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ బిషప్ ఉడుమల బాల, ఎక్లేసియా మినిస్ట్రీ బిషప్ కళ్యాణపు డేనియల్, బిషప్ జాన్ మార్కండేయ,పాస్టర్ దామెర ఐజక్,ఇమనీయల్ ,ఎస్సీ బీసీ కమిషన్ వరంగల్ డయాసిస్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్ ,పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ లు,వివిధ సంఘాల పాస్టర్ లు, సంఘ కాపారులు,సంఘ పెద్దలు,క్రైస్తవ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివేకవర్ధినిలో దాశరథి వర్ధంతి వేడుకలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం దాశరధి కృష్ణమాచార్యుల వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దాశరధి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణలి అంటూ తెలంగాణ గొంతును తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరధి అన్నారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ, తెలంగాణ విముక్తి కోసం అనేక రచనలు చేశాడన్నారు. దాశరధి కృష్ణమాచార్య మన మహబూబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డయాలసిస్ హెపటైటిస్ బిమిషిన్‌ను అందుబాటులో ఉంచాలి..

## -ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ- కెవిపిఎస్ డిమాండ్




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) కుల వ్యతిరేక పోరాట సమితి ( కెవిపిఎస్) సంఘాల ఆధ్వర్యంలో కిడ్నీ సమస్య తో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో చికిత్స కొరకు వస్తున్న బాధితులకు డయాలసిస్ హెపటైటిస్ బిమిషిన్ అందుబాటులో ఉంచి వైద్యులకు చికిత్స చేయాలని మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్స్ సూపర్డెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘాల నాయకులు పరశురాములు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు దామరచర్ల ప్రాంతంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పారిశ్రామిక ఇండస్ట్రీల వల్ల వచ్చే కాలుష్యం ద్వారా నీరు గాలి కలుషితమై రోజురోజుకు కిడ్నీస్ బాధితులు పెరిగిపోతున్నారు కిడ్నీ సమస్యతో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు చికిత్స కోసం వస్తున్న బాధితులకు డయాలసిస్ హెపటైటిస్-బి మిషన్ లేకపోవడం వల్ల సరైన వైద్య సౌకర్యం కల్పించకుండా నల్గొండ నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి కిడ్నీస్ బాధితులను తరలించడం వల్ల కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాళ్లు అన్నారు కొంతమంది బాధితులు మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ హెపటైటిస్-బి మిషిన్ లేకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారితే వైద్యరంగం బలోపేతమైతదని భావించిన పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందన్నారు ఈ విషయంపై ప్రభుత్వ వైద్య స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డయాలసిస్ హెపటైటిస్-బి మిషన్ ను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూ మాన్ నాయకులు వినయ్ వెంకటేష్ రవి అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి వరంగల్ లో ఉద్యమ కళాకారుల సదస్సు

**-సదస్సులో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమకారుల ఫోరం నాయకులు**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యమ కళాకారుల సదస్సును ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు వరంగల్ సదస్సుకు హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమకారుల ఫోరం నాయకులు, ఉద్యమ కళాకారుల డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని సదస్సు నిర్వహించినట్లు వారు తెలిపారు వారి యొక్క డిమాండ్లు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పింఛన్ గుర్తింపు కార్డులతో పాటు సంస్కృతిక సారధిలో కళాకారులకు 1000ఉద్యోగాలు కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమ కళాకారుల ఆకాంక్షను మరియు గత ప్రభుత్వంలో కన్న కలలను సాకారం కాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉద్యమ కళాకారులు ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా సదస్సులో వారు గుర్తు చేశారు ముఖ్యమంత్రి వెంటనే ఇచ్చిన హామీలను మంజూరు చేయించి ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య ఉమ్మడి జిల్లా మహిళా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ యాదాద్రి భువనగిరి మండలఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉద్యమ కళాకారుల సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి కదిరిని స్వామి జిల్లా ఉద్యమ కళాకారుల కన్వీనర్ సురుపంగా గణేష్ పాల్గొన్నారు.

# ప్రత్యేక తరగతులు ప్రారంభించిన ప్రిన్సిపాల్



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం ఆదర్శ పాఠశాల కల్వల నందు మంగళవారం నుండి మార్చి వరకు డీఈఓ ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులు 10వ తరగతి ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రారంభించారు. సాయంకాలం నాలుగు గంటల నుండి ఐదు 15 నిమిషాల వరకు ఈ తరగతులు నిర్వహిస్తారు. రోజు రోజువారి సబ్జెక్ట్స్ కేటాయించబడ ఉపాధ్యాయులు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపాల్ నవీన్ తెలియజేశారు. అలాగే ఎవరైనా విద్యార్థుల స్నాక్స్ కొరకు దాతలు ఉంటే విరాళాలు ఇచ్చి అల్పాహారం అందించగలరని తెలియజేశారు.

# నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరైన సమాచారం అందించి,సహకరించాలి...**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా....**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
నేటి (బుధవారం) నుండి జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరైన సమాచారం అందించి సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని మొత్తం సుమారు 2 లక్షల 63 వేల కుటుంబాలు ( జిడబ్ల్యూఎంసీ, వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపల్ అర్బన్ పరిధిలో 1,17,256 కుటుంబాలు, రూరల్ పరిధి 11 మండలాల్లోని 1,45,882 కుటుంబాలు )లకు గాను (150) కుటుంబాలను ఒక గణన బ్లాకు చొప్పున మొత్తం 1841 గణన బ్లాకులుగా విభజించి,2025 గణకులను మరియు సుమారు (10) గణకులకు ఒక పర్యవేక్షకుడు చొప్పున మొత్తం 204 పర్యవేక్షకులను నియమించి వారికి గత మూడు రోజులుగా శిక్షణా తరగతులు నిర్వహించి,సన్నద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇట్టి సర్వే మొత్తం (2) దశలలో నిర్వహించడం జరుగుతుందని,మొదటి దశ ఈ నెల 6 నుండి 8వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేసి కుటుంబ జాబితా షెడ్యులు ద్వారా మొత్తం కుటుంబాల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. రెండవ దశ ఈ నెల 9 నుండి (15) రోజుల పాటు సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం చేయడం జరిగిందని,ప్రజాప్రతినిధులు కూడా ఈ సర్వే నందు భాగస్వాములు అవుతారన్నారు. ఈ సర్వేలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యులై ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు.

# పాడి క్లినిక్ పరికరాల పంపిణీ



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రం పరిధిలో గల ఐకెపి మరిపెడ మండలం తాళ్లవుకల్ మరియు చిన్న గూడూరు మండలం గుండం రాజు పల్లి వద్ద కొనుగోలు కేంద్రములకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రం చైర్మన్ గంట సంజీవరెడ్డి వద్ద కొనుగోలు కేంద్రం నకు అవసరమైన తాటిపత్రిలు, వడ్లు తేమ కొలుచు తేమయంత్రము,వడ్లను శుభ్రపరచు ప్యాడీక్లీనర్ మరియు ఎలక్ట్రానిక్ కాంటాను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఓలం రమేష్ ,కొట్టం రాము, రైతు ప్రతినిధి బొబ్బల యాకోబ్ రెడ్డి ,పిసిసి సభ్యులు దస్రు నాయక్, మరియు జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే అమరలింగేశ్వరరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ ఛైర్మన్ మెడబోయిన కాటం రాజు తండ్రి మెడబోయిన కొమురయ్య మరియు ఆలేరు బిఆర్ఎస్ పార్టీ 9వ వార్డు అధ్యక్షులు గట్టు రాజు తల్లి కమలమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్ వారి వెంట ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,తోటకురి బీరయ్య చోల్లేరు మాజీ సర్పంచ్ అరె మల్లేష్ గౌడ్, మహబూబ్ పేట మాజీ సర్పంచ్ కోల వెంకటేష్ గౌడ్, గౌడ సంగం ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, సతీష్,మోటే వెంకటేష్ , బోయిన్ పల్లీ రమేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మంచిరోని మామిళ్ల గ్రామం తుమ్మల సత్తిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు తుర్కపల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం మరణించిన పుల్లెల భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, మాజీ ఎంపిటిసిలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, శాగర్ల పరమేష్ యాదవ్, గుంటి శ్రీశైలం యాదవ్, భాస్కర్ నాయక్, బబ్బూరి ఓంకార్, ఎండి యాకూబ్ మాడోత్ శ్రీనివాస్, ఒర్సు బిక్షపతి, గడ్డమీద యాదగిరి, రాసాల ఐలేష్ యాదవ్, పుల్లెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి




**-రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**
**-తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**
**-ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని,దళారులను నమ్మి మోసపోవద్దని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు మరియు ఇతర సదుపాయాలపై మరియు రైతుల నుండి ధాన్యం కొనుగోలు, ధాన్యం డబ్బుల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ శాతం (17శాతం కన్నా తక్కువ) తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిసిఎస్ఓ కిష్టయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకేపి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఇంట్లో సామాగ్రి దగ్ధం

**రఘునాథపల్లి / తరంగాలు**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ సర్క్యూటులో ఇల్లు దగ్ధమైన ఘటన రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే గబ్బెట గ్రామానికి చెందిన పెండెల నరేష్ అనే పేద రైతుకు చెందిన ఇంట్లో మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల కోసం పొలం వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంటు షాట్ సర్క్యూట్ తో ఇంట్లో ఉన్న వస్తువులతో పాటు సుమారు 35 వేల రూపాయల నగదు మంటల్లో కాలి బూడిద అయిందని




బాధితుడు విలపించాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు పెండేల నరేష్ అందరిని వేడు కుంటున్న ఘటన పలువురుని కంటతడి పెట్టిస్తుంది

## ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**-మాదిగ,మాదిగ ఉప కులాల జేఏసీ....**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**
మాదిగ,మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు,ప్రజా సంఘాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ మాదిగ జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్ ధన్యవాదములు తెలియజేశారు.మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో జేఏసీ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తూల్ల కుమారస్వామి,జన్ను రాములు ,జన్ను నరుసన్న , వళ్ళందాస్ కుమార్ , మారపెల్లి ఎల్లయ్య , డాక్టర్ కొండేటి శ్రీనివాస్,కంజర్ల మహేష్,జక్కీ శ్రీకాంత్ , తాటికాయల వివేకానంద , దమ్మన్నపేట యకన్న,జన్ను రాజు,జోగుల సంపత్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణను వెంటనే అమలుచేయాలని,అది అమలయ్యే వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడదని ప్రభుతాన్ని డిమాండ్ చేసుకొనుటకై వర్ధన్నపేట,పర్వతగిరి , ఐనవోలు,హసంపర్తి , కాజీపేట,హన్మకొండ,వరంగల్ మండలాల నుండి వందలాదిగా మాదిగ,ఉప కులాల జాతి బిడ్డలను తరలించిన నాయకులకు, కార్యకర్తలకు,తరలి వచ్చిన జాతి బిడ్డలందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఐక్యతను నిర్ణతరం కొనసాగించాలని అందులో అందరూ కంకనబద్దులై కలిసి ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మీడియా సమావేశం

**-నిర్వహించిన ఆలేరు మాజీ శాసనసభ్యుడు బూడిద భిక్షమయ్య గౌడ్**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
రేవంత్ రెడ్డి సర్కార్ దమనకాండ కొనసాగిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు రేవంత్ రెడ్డికి అలవాటే .ఆయనలాగే అందరూ ఉంటారు అనుకోవడం పొరపాటు . మొన్న కేటీఆర్ బావమరిది గృహప్రవేశం పార్టీ చేసుకుంటే కూడా రేవంత్ విషం చిమ్మాడు. నా సొంత ఊరిలో నేను వ్యవసాయ క్షేత్రంలో ఇల్లు నిర్మిస్తుంటే నాపైన కూడా పోలీసుల చేత నోటీస్ ఇప్పించాడు. పాలన చేతగాక పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యం చేస్తుండు. రైతుల ధాన్యం కొనేదిక్కులేదు. పెంచుతామని పెన్షన్లకు దిక్కులేదు. 6 గ్యారంటీలకు దిక్కులేదు .పాదయాత్రలు అంటూ, మూసి సుందరీకరణ అంటూ రేవంత్ రెడ్డి ఫోజులిస్తున్నాడు . రాష్ట్రంలో రైతులు చచ్చిపోతుంటే రేవంత్ రెడ్డికి పట్టదు . రాష్ట్రానికి పట్టిన శని రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి పాలనలో అన్ని విధ్వంసాలే.ఏ ఒక్కరు సంతోషంగా లేరు. గురుకులాలు సర్వనాశనం అయ్యాయి .విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.అయినా కూడా రేవంత్ రెడ్డికి చీమకుట్టినట్టు లేదు. ఇక జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అల్ప సంతోషి. ఏతుల మంత్రిగా ఆయన పెరు పడ్డాడు. అన్నదాతలు ఆగం అవుతుంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎక్కడ పోయిండు. జిల్లాలో పాలను పడకేసింది. ఖబద్దార్ రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జోలికొస్తే మాడి మసై పోతావ్. ఆలేరు మాజీ శాసనసభ్యుడు.బూడిద బిక్షమయ్య గౌడ్. విలేకరుల సమావేశంలో మాజీ రైతు సమితి నాయకులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,ఓం ప్రకాష్,జిల్లా నాయకులు కుతాడి సురేష్, వాళ్లపు విజయ్,గాజుల నవీన్ గౌడ్, బతక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంని కలిసిన ప్రభుత్వ విప్ తో కలిసి బ్లాక్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్.

# హై స్కూల్ విద్యార్థులకు షూస్ సాక్స్ అందజేత

**-అందజేసిన హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులందరికీ బ్లాక్ షూస్ సాక్స్ హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందజేశారు. అనంతరం గౌరవ సలహాదారులు ఐటి పాముల రవీంద్ర మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని గతంలో కూడా కొన్ని కార్యక్రమాలకు



ఆర్థిక సహాయం చేశానని రాబోయే రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధి కోసం సహకరిస్తానని ఆయన తెలిపారు అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు సామాజిక సేవలో హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఎప్పుడు ముందుంటారని గుర్తు చేశారు ప్రధానోపాధ్యాయులు అలకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అడగగానే వెంటనే స్పందించి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహకారం అందించినందుకు హైస్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నాగేల్లి వలి పోలేపాక బిక్షపతి వంగరి రమేష్ పబ్బు స్వామి ఉపాధ్యక్షులు మైసొల్ల శ్రీకాంత్ అసోసియేషన్ సభ్యులు దయ్యాల వెంకటేశం మహేష్ అనిల్ జగన్ అమరేందర్ విగ్నేష్ వెంకటేశం మధు జ్ఞానేశ్వర్ పోలేపాక నరేష్ మల్లం వెంకటేష్ సాయి ఉపాధ్యాయురాలు మునగపాటి వరమ్మ మామిడి కవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**-పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి**

**-ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్**

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో, పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ అన్నారు.మంగళవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక




ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో, విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంతో పాటు రవాణా సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుపయోగంగా ఉన్న కళాశాల ప్లే గ్రౌండ్ ను ఉపయోగం లోకి తీసుకురావాలని, అదేవిధంగా విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్, జిల్లా నాయకులు చిలువేరు వికాస్, ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు ముద్రకొలా అనిల్ కుమార్, సిగాని రణదీఫ్, బి. నరేష్, జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు ఎం. గణేష్, దయాకర్, వెంకన్న, శివ చరణ్, శ్రావ్య, శారీన్, రాజేశ్వరి, కావ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కుంభం రేణుక ఎరుకల పై అత్యాచారంను సుమోటోగా స్వీకరించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు

**-బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిరిశాల శ్రీనయ్య.**

**-ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్.**

**-మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సురేష్**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ కమిషనర్ మేము బాధిత రాలు తరపున చేసిన పోరాట ఫలితంగా కృషిని గుర్తించడం జరిగినందుకు హార్షం వ్యక్తం చేస్తూ ఆదివాసి గిరిజన మహిళ కుంభం రేణుక పై అత్యాచారం చేసిన గంట కృష్ణయ్య పై ఎస్సీ,ఎస్టీ ఆకృత్యాల నిరోధక చట్టం మరియు నిర్భయ కేసులను వెంటనే నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలి బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శిరీషాల శ్రీనయ్య,ఏఐఎంఐఎం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి మరియు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫరూక్,మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ నవంబర్ 5న,మంగళవారం నాడు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ స్థానిక సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కి నిందితుని పై మరొకసారి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వినతి పత్రాల ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసి ఎరుకల మహిళ కుంభం రేణుకపై అత్యాచారం మరియు ఆత్మహత్యకు గల కారకుడైన గంటా కృష్ణయ్య యాదవ్ పై చట్టపరమైన ఎస్సీ,ఎస్టీ ఆకృత్యాల నిరోధక చట్టం




ఆధారంగా మరియు నిర్భయ కేసులు వెంటనే నమోదు చేయాలని నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం లక్ష్మీ దేవిగూడెం గ్రామంలో అక్టోబర్ 22న,ఆది వాసి ఎరుకల మహిళ కుంభం రేణుకపై అత్యాచారం చేసి ఆమె ఆత్మ హత్యకు కారకుడైన కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు గంటా కృష్ణయ్య యాదవ్ పై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరుతూ బాధ్యతరాలకి 50 లక్షల రూపాయలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఇదే అంశాన్ని నవంబర్ 2న,వేములపల్లి ఎస్సై, మిర్యాలగూడ పట్టణ డిఎస్పి,నల్లగొండ జిల్లా ఎస్పీ మరియు నల్లగొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం కూడా సమర్పించడం జరిగింది.కావున అధికార పార్టీకి చెందిన వ్యక్తి కాబట్టే సంఘటన జరిగి 15 రోజులు అవుతున్నా ఎందుకు నేటి వరకు చర్యలు తీసుకోవడం లేదని తెలియజేస్తూ నిందితుడిపై 24 గంటల్లోపు కేసు నమోదు చేసి పోలీస్ అదుపులోకి తీసుకోవాలని కోరుతూ,లేని యెడల అధికార పార్టీ అండదండలతో కొమ్ము కాస్తే రాష్ట్రవ్యాప్తంగా అన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళితులను ఏకం చేసి నిందితుడని శిక్షించే దాకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిమాండ్ చేస్తున్నామని తెలియజేస్తూ,అలాగే తెలంగాణ రాష్ట్ర రాజధాని ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ కమిషన్ ల ముందు బాధితురాలకి న్యాయం చేసేదాకా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి శిరీశాల శ్రీనయ్య, ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మరియు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫరూక్,మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి చల్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో బెల్ట్ షాపులను నివారించాలి

**-నిబంధనలు పాటించని బ్రాండ్ షాపుల అనుమతులు రద్దు చేయాలి...**

**-సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి...**



**తరంగాలు/ జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాలో బెల్ట్ బ్రాండ్ షాపుల ద్వారా ఏరులై పారుతున్న మద్యాన్ని అరికట్టి,ప్రజల ఆరోగ్యం తో పాటు వారు ప్రశాంతమైన జీవనం కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ కార్యదర్శి మొకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషకు కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 48 ప్రభుత్వ లైసెన్సు కలిగిన వైన్ షాపులు ఉన్నాయని,వీటి పరిధిలోని గ్రామాలలో జిల్లా మొత్తంలో వేలాదిగా బెల్ట్ షాపులు బారు షాపులను తలపించే విధంగా ఉన్నాయన్నారు.గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతంలో ఏరులై పారుతున్న బెల్ట్ బ్రాందీ షాపుల వల్ల యువత, కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు మద్యానికి బానిసలు అవుతున్నారని, అప్పులు చేసి మరీ మద్యం తాగుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. బెల్ట్ షాపులలో మద్యం అధిక ధరలకు అమ్ముతూ ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. మద్యం సిండికేట్ వ్యాపారులు బెల్ట్ షాపు వారికి పది నుంచి 20 రూపాయలకు క్వాటర్కు ఎక్కువగా విక్రయిస్తున్నారని ఇదే అనునుగా బెల్ట్ షాపు నిర్వాహకులు దోపిడీ చేస్తున్నారని తెలిపారు.ప్రజల మధ్య అనేక గొడవలు మద్యం కారణంగా జరుగుతుయన్నారు. అంతేకాకుండా కుటుంబ కలహాలు రోజురోజుకు పెరిగి పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ ప్రజలు తిరుగుతున్న దయనీయ పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణం బెల్ట్ షాపులు నివారించి, నిబంధనలను పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవలసిన ప్రొహిభిసన్ అండ్ ఎక్సైజ్ అధికారులు చెప్పినప్పటికీ మామూళ్లకు అలవాటు పడి గాలికి వదిలారని తెలిపారు.పట్టణంలో బ్రాండ్ షాపుల వల్ల ట్రాఫిక్కు సమస్యలు దానివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ఎన్ హెచ్ హైవే రోడ్డు 163 పైన పెంబర్తి నెల్లూట్ల బ్రిడ్జి కింద వైన్ షాప్ వల్ల రోడ్డు ప్రమాదాలు అనేకం జరిగి ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ కుటుంబం రోడ్డున పడ్డవాళ్ళు అనేక ఉన్నారని కలెక్టర్కు వివరించారు.తక్షణం బెల్ట్ షాపుల నివారణ చర్యలు చేపట్టడం కోసం రెవెన్యూ ఎక్సైజ్ డిపార్టుమెంటును సమన్వయం చేస్తూ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసి జిల్లాలోని వైన్ షాపులన్నీ తనిఖీలు నిర్వహించి నిబంధనలను పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే బెల్ట్ షాపుల నిర్వాహనకు ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు.లేకుంటే సిపిఎం జిల్లాలోని ప్రజలందరి సమీకరించి దశలవారి ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ అంశంపై స్పందించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజయేందర్, డివైఎఫ్ఐ నాయకులు కనుక చారి,ఎస్ఎఫ్ఐ నాయకులు యాకన్న,తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలసీకి మిల్లర్ల సహకారం అవసరం






**-రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉంది**

**-అటు రైతులు,అటు ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం**

**-రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ కార్యదర్శి,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహన్**



**తరంగాలు/నల్గొండ ఆర్సీ :** కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్), ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీకి మిల్లర్ల సహకారం అవసరమని రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ కార్యదర్శి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్.చౌహన్ కోరారు.మంగళవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉందని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానం వల్ల ఇటు రైతులు,అటు ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సేకరించే ధాన్యం విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని, సన్నధాన్యానికి రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని,మిల్లింగ్ చార్జీలను నాలుగింతలు పెంచడం జరిగిందని, కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సీఎంఆర్ కేటాయించడం జరుగుతున్నదని,పెండింగ్లో ఉన్న మిల్లర్ల మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలను సాధ్యమైనంత త్వరగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు.సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని,రెండు కోట్ల 80 లక్షల మంది రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని,ఇందుకోసం మిల్లర్లు, అధికారులందరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.గత 5 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 900 కోట్ల రూపాయల ట్రాన్స్పోర్ట్ చార్జెస్ ను కేంద్రం నుంచి తీసుకురావడం జరిగిందని,ఇకపై మిల్లర్లకు వచ్చే ప్రతి బెనిఫిట్ ను సకాలంలో అందిస్తామని ఆయన తెలిపారు.ఖరీఫ్,రబీ సిఎంఆర్ లో నల్గొండ జిల్లా ముందు ఉందని,ఖరీఫ్ 99 శాతం ,రబీ 75 శాతం సీఎంఆర్ పూర్తి చేయటం పట్ల ఆయన అభినందించారు.తక్కినది కూడా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఇకపై మిల్లర్లు సీఎంఆర్ చెల్లింపులో డిఫాల్ట్ అన్న పదమే రాకుండా చూసుకోవాలని కోరారు. బ్యాంకు గారెంటీ అన్నది కేవలం సీఎంఆర్ వరకు మాత్రమేనని,ఎలాంటి బాకీ కి సంబంధం లేదని,మిల్లరు ఎప్పుడు సీఎంఆర్ చెల్లిస్తే అప్పుడు బ్యాంకు గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు గ్యారంటీతో పోలిస్తే మిల్లర్లకు వచ్చే లాభం మూడు శాతం ఎక్కువ ఉందని ఆయన చెప్పారు.మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ,ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ నోడల్ అధికారి అనిత రామచంద్రన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ చేయాలని కోరారు. రైతు ప్రాధాన్యంగా రైతును దృష్టిలో పెట్టుకొని ఇటు మిల్లర్లు ,అటు అధికారులు కృషి చేయాలని,అన్ని కేంద్రాలలో ట్రాన్స్పోర్ట్ ,ట్రక్స్, తేమ వంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని, ధాన్యం సేకరణను దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు.జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ సన్నరకంధాన్యానికి ఓటీఆర్ నిర్ణయించాలని,పెండింగ్లో ఉన్న మిల్లింగ్ చార్జెస్ వెంటనే రిలీజ్ చేయించాలని, పెండింగ్ లో ఉన్న ఖరీఫ్,రబీ సిఎంఆర్ చెల్లింపుకు వెసులుబాటు కల్పించాలని,ఒకటి రెండు టన్నుల చెల్లించాల్సి ఉన్న 33 మిల్లులను డిఫాల్ట్ లో పెట్టకుండా వారికి కూడా సీఎంఆర్ కేటాయించాలని కోరారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటిఆర్ సాధ్యం కానీ పక్షంలో ప్రోత్సాహం ఇవ్వాలని, గతంలో పెండింగ్లో ఉన్న చార్జీలు అన్నిటిని ఇప్పించాలని,ప్రభుత్వం నుండి పూర్తి సహకారాన్ని కోరుతున్నామని,ప్రభుత్వ సహకారంతో బాయిల్డ్ రైస్, రా రైస్,సిఎంఆర్ డెలివరీ సకాలంలో చేస్తామని, చిన్నచిన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరారు.అనంతరం కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో తాలు, తరుగు,తేమ వంటివి నియంత్రించాలని, ప్రతి ధాన్యం కేంద్రానికి ధాన్యాన్ని శుభ్రం చేసే యంత్రాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మెకనైజ్డ్ క్లీనర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలని, నిబంధనలకు లోబడి తేమ ఉంటే వెంటనే తరలించాలని, సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా గుర్తించి కొనుగోలు చేయాలని,ధాన్యం సేకరణలో ఎలాంటి వ్యతిరేకత లేకుండా చూసుకోవాలని,లీగల్ మెట్రాలజీ అధికారులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి కాంటాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ జిల్లా రైస్ మిల్లర్లు రాష్ట్రానికే ఆదర్శంగా ఉన్నారని ,అడిగిన వెంటనే ప్రభుత్వం విధించిన షరతులతో బ్యాంకు గ్యారంటీకి అనుమతించడం జరిగిందని తెలిపారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ 2024-25 వానకాలం ధాన్యం కొనుగోలుపై వివరాలు సమర్పించారు.జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, డిఆర్డిఓ నాగిరెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి,ఎల్డిఎం శ్రామిక్, జిల్లా సహకార శాఖ అధికారి పత్య నాయక్,రైస్ మిల్లర్ల ప్రతినిధులు,ఏపీఎంలు, అసిస్టెంట్ రిజిస్టర్ లు,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, ద్విచక్ర వాహనం ఢీ ఒకరి మృతి, మరొకరికి గాయాలు





**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో తాడేం కుమార్ స్వామి రైస్ మిల్ వద్ద ఆటో ద్విచక్ర వాహనంను వెనకనుంచి ఢీకొన్న ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా యువకునికి గాయాలయ్యాయి. వారి కొడుకు ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం వడ్డెగూడెం నుంచి ఘన్పూర్ కు బ్యాంక్ పని నిమిత్తం వెళ్ళుచుండగా తాడం కుమారస్వామి రైస్ మిల్లు వద్ద మద్యం తరలిస్తున్న ఆటో వెనుక నుంచి బైకును ఢీకొన్నది అని చెప్పాడు.ఈ ప్రమాదంలో వడ్డే గూడెం ఎస్సీ కాలనీకి చెందిన బండ్ల ఏసు మని అనే మహిళకు తలకు తీవ్ర గాయాలపాలయి అక్కడి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా డాక్టర్లు చూసిమృతి చెందినట్లు తెలిపారు. ఆమెతో పాటు ద్విచక్ర వాహనంపై ఉన్న యువకుడికి తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానికుల సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలియజేశారు. అయితే ఈ విషయం తెలుసుకున్న జఫర్గడ్ ఎస్సై రామ్ చరణ్ నాయక్ సంఘటనా స్థలాన్ని చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించి వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు.అనంతరంప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఎస్సై రామ్ చరణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన నాయిని రామ్ రెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూరు(ఎం) తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా మృతుని పార్థివ దేహానికి నివాళులుర్పించి వారి కుటుంబాన్నీ పరామర్శించి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పల్లెర్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలనుండి పాల కేంద్రంలో పని చేస్తూ గ్రామ ప్రజలుకు అందుబాటులో ఉంటూ ఆప్యాయత అందరితో కలిసి మెలిసి ఉండేమంచి మానవత్వం గల వ్యక్తి మన నుండి దూరం కావడం చాలా బాధాకరణమైన విషయం వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,మాజీ వార్డు మెంబర్లు సోలిపురం నర్సింహా రెడ్డి,పెద్దగాని వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణి



**తరంగాలు/ కన్నాయిగూడెం:** కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి బోరుగూడెం కు చెందిన సెగ్గెం కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి,50కిలోల బియ్యంతో పాటు వంట సామాగ్రి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం డి.అప్సర్ పాషా,మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చీదరి సుమన్,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సాంబశివ,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అబ్బు రమేష్,మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్,ముప్పనపల్లి గ్రామ అధ్యక్షులు దాసరి నర్సింగరావు, జిల్లా బీసీ నాయకులు కటకం మల్లయ్య, ఎం డి. సాయక్, మండల నాయకులు వనపర్తి రామయ్య,చింతకుట్ల వెంకటయ్య, ముదురుకోళ్ల బిక్షపతి, మంచాల సత్యం,కంచె రమేష్, స్థానికులు సెగ్గెం సుధాకర్, బొడ్డు సమ్మయ్య, ఆదినారాయణ, బత్తుల నవీన్, పెద్ది లక్ష్మినారాయణ, సెగ్గెం నర్సింగరావు, గంప గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ మున్సిపాలిటీ కి నూతన కమిషనర్

**-కమిషనర్ను కలిసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల ,కాంగ్రెస్ నాయకులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
పాల్వంచ పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కె.సుజాత ని డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలసి అభినందించారు.మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ని శాలువా బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్డీఎం కోఆర్డినేటర్ బత్తి కిషోర్ ,కాల్వ భాస్కరరావు,ఎస్వీఆర్కే ఆచార్యులు,కనగాల నారాయణరావు,బాలినేని నాగేశ్వరరావు, చింత నాగరాజు, వై వెంకటేశ్వర్లు,ఎస్.కె. చాంద్ పాషా,దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి,వాసు మల్ల సుందర్రావు,శనగ రామచందర్ రావు,మస్నా శ్రీనివాస్,పులి సత్యనారాయణ,పైడిపల్లి మహేష్ ,ఉండేటి శాంతి వర్ధన్,శ్రీలతారెడ్డి ,అరుణ రెడ్డి,వేమ రాంబాబు, పాకలపాటి రోశయ్య చౌదరి,సందు ప్రభాకర్, చెరుకుపల్లి సూర్య కిరణ్,గంధం నరసింహారావు, సోముల గూడెం నాగేశ్వరరావు,ఎస్.కె భాషా,ప్రశాంత్ కాలనీ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండలం అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలిసి విజ్ఞప్తి**

**-తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ మంగళవారం నాడు హైదారాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్,మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక శాతం గిరిజన ప్రాంతం కలిగిన తుర్కపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన తనతో పాటు ఎంపీ, ఎమ్మెల్సీ ఇతర నిధులను తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరుప్పల ఐలయ్య, దేవరుప్పల మల్లేశం,దానబోయిన మల్లేశం, జిట్ట కిషన్ యాదవ్, గాజె మల్లేశం, దానబోయిన నవీన్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





**తరంగాలు / కన్నాయిగూడెం :**
తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పంపిణి చేశారు.కన్నాయిగూడెం మండలం లోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని శంకరయ్య తండ్రి లక్ష్మయ్య 60.000 చెక్కును, ముప్పనపల్లి కి చెందిన తిప్పనపల్లి సమ్మయ్య తండ్రి పోషయ్య 60.000, లక్ష్మిపురం గ్రామానికి చెందిన బోట సర్వేష్ 12 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం డి. అప్సర్ పాషా ఇంటింటికి వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం డి. అప్సర్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చీదరి సుమన్,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సాంబశివ,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అబ్బు రమేష్,మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్,ముప్పనపల్లి గ్రామ అధ్యక్షులు దాసరి నర్సింగరావు, జిల్లా బీసీ నాయకులు కటకం మల్లయ్య, ఎం డి. సాయక్, మండల నాయకులు వనపర్తి రామయ్య,చింతకుట్ల వెంకటయ్య, ముదురుకోళ్ల బిక్షపతి, మంచాల సత్యం,కంచె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్ధవంతమైన సేవలు అందాలి

**-అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**

**-పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న డ్రగ్స్ (మందుల) వివరాలతో బోర్డు ఏర్పాటు**

**-బయోమెట్రిక్ ద్వారా వైద్యులు,సిబ్బంది హాజరు నమోదు**

**-గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై దృష్టి సారించాలి**

**-వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్ధవంతమైన సేవలు అందాలని,ఆ దిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని 26 పి.హెచ్.సి. లు, 4 అర్బన్ పి.హెచ్.సి. లలో అందుబాటులో ఉన్న మందుల వివరాలతో బోర్డులను రేపటి వరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఖమ్మం జిల్లాలో వైద్య శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ జిల్లా యంత్రాంగం చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాటు,తప్పు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సంబంధించి జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, నవంబర్ చివరి నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. పి.సి.పి.ఎన్.డి.టి క్రింద స్కానింగ్ సెంటర్ల తనిఖీలు వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి.లో బయో మెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు,సిబ్బంది హాజరు నమోదు చేయాలని,పి.హెచ్.సి.వారీగా సిబ్బంది హాజరు వివరాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఫీల్డ్ స్థాయిలో వెళ్ళే సిబ్బంది లైవ్ లోకేషన్ తీసుకోవాలని అన్నారు.టీబీ కేసుల గుర్తింపు,వారికి అవసరమైన చికిత్స అందించడం,మొదలగు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీ ఏ.ఎన్.సి.రిజిస్ట్రేషన్ చేయించి వారికి టీకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ఫస్ట్ టైం ఏ.ఎన్.సి.రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్న పి.హెచ్.సి.కేంద్రాల పరిధి పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.అనీమియా కేసులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల ప్లానింగ్ పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు.గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందాలని,అనీమియా ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.మొదటి కాన్పు జరిగే మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని,వారిచే సబ్ సెంటర్ల పరిధిలో అవసరమైన వ్యాయామం, యోగా చేయించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డిసెంబర్ నుంచి మార్చి వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రోఫైల్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు సంబంధించి కనీస వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు కనీస వైద్య పరీక్ష నిర్వహించాలని, సమస్యాత్మకంగా ఉన్న పిల్లలకు వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రిలో అవసరమైన పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా.బి. కళావతి బాయి,జిల్లా టిబి అధికారి డా.వి.సుబ్బారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ.డా.సైదులు,వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తి రైతుల సమస్యలపై ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా శ్రేణులు.

**-జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తో సమావేశం**

**-రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాతా మధుసూదన్,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్,మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్.జె.సి కృష్ణ ఇతర నాయకులు ఖమ్మం పత్తి మార్కెట్లో ఆందోళన నిర్వహించారు.అనంతరం బిఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కు ఈ క్రింది అంశాలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ప్రస్తుతం సీజన్ లో పత్తి రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది.పత్తి రైతులు తమ పంటను సరైన ధరకు అమ్ముకోలేకపోతున్నారు. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులు మార్కెట్లో అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో పత్తి రైతుల సంక్షేమం దృష్ట్యా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు సిసిఐ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి.అకాల వర్షాలు,తుఫాన్లు ఇతర వైపరీత్యాలవల్ల రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన పత్తి రైతులను వెంటనే ఆదుకోవాలి.నష్టపోయిన ప్రత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు 1000 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.జాతీయ వ్యవసాయ విధానం (ఈ-ఎన్ ఏ ఎన్) ను అన్ని వ్యవసాయ మార్కెట్లలో తక్షణం అమలు చెయ్యాలి.రైతుల సౌకర్యార్థం గతంలో మాదిరిగా సబ్సిడీ క్యాంటీన్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు పునరుద్ధరించాలి. సీసీఐ కేంద్రం నిర్వహిస్తున్న జిన్నింగ్ మిల్స్ పై విచారణ చేపట్టాలి. సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు చేపడతానని బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందానికి హామీ ఇచ్చారు.ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు & ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్.జె.సి కృష్ణ , ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వీరు నాయక్, బాషబోయిన వీరన్న, స్థానిక కార్పొరేటర్లు తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు,పసుమర్తి రామ్మోహన్, నాయకులు డెరంగుల బ్రహ్మం,యర్రా అప్పారావు, ముత్యాల అప్పారావు, బంక మల్లయ్య, మాటేటీ కిరణ్, పగడాల నరేందర్,లింగనబోయిన్ సతీష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి

**-కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన జిల్లా రైతాంగం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ రైతు సంఘం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. తేమ శాతం నిబంధనలు సిసిఐ సడలించి పత్తి కొనుగోలు చేయాలి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దృష్టి కి పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలు వివరించారు.ఖమ్మం జిల్లాలో ప్రధానమైన వాణిజ్య పంట పత్తిఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు,తెగుళ్లుమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు జరగటం లేదు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన ఇప్పటివరకు కొనుగోలు నామా మాత్రం గా జరుగుతున్న పరిస్థితి ఉందని వివరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు.జిల్లా అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని కోరారు,సిసిఐ తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి సంపూర్ణంగా కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ఏర్పాటు చేసిన 9 కొనుగోలు కేంద్రాలు స్వయంగా పరిశీలించి పత్తి కొనుగోలు వేగవంతం చేయుటకు ఈ రోజు నుండి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్,కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్ సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు,బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం నిరంతరం పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే

**-మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న.నాగేశ్వరరావు పిలుపు**
**-ఘనంగా జరిగిన సిపిఎం రఘునాదపాలెం మండల 4వ మహాసభ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రఘునాదపాలెం:పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.స్థానిక పువ్వాడ.ఉదయ్ కుమార్ నగర్ గ్రామ పంచాయితీలో సిపిఎం రఘునాదపాలెం మండల 4వ మహాసభ మండల నాయకులు షేక్.రహీం,మంగా,కుమార్ ల అధ్యక్షతన ఘనంగా ఉత్సాహపురితంగా జరిగింది.మహాసభకు మండల వ్యాప్తంగా ఎంపికైన సిపిఎం శ్రేణులు హాజరైయ్యారు. మహాసభ ప్రారంభానికి ముందు పువ్వాడ నగర్ లో సిపిఎం పథకాన్ని సీనియర్ నాయకులు షేక్. జానిమియ ఎగురవేసి స్టుపానీ ఆవిష్కరించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోవడం లేదని వారు ఆరోపించారు. హామీల అమలుకు పార్టీ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని,పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నికరంగా పోరాడేది సిపిఎం,కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి గత మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టాడు.అనంతరం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో పార్టీ ఆద్వర్యంలో నిరంతరం పోరాడిందని,భవిష్యత్ లో మండలంలో సిపిఎం బలోపేతానికి కార్యకర్తలు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, నవీన్ రెడ్డి, ప్రజా కవి దేవేంద్ర,ఎర్ర శ్రీనివాసరావు, దొంగల తిరుపతిరావు, తుమ్మ విష్ణువర్ధన్,పిన్నీటి రమ్య, జబ్బర్, ఎస్ కె వి ఏ మీరా ,డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి సదానందం,అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, బండారు యాకయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కూచిపూడి నరేష్ గ్రామ కార్యదర్శి కొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లలో దగాపై రైతన్న కన్నెర్ర

**-సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కు తాళాలు**
**-కాంటాలను అడ్డుకున్న రైతులు**
**-ప్రైవేటు విక్రయాలు 5,200 మెట్రిక్ టన్నులు**
**-బాగం హేమంతరావు**



**తరంగాలు/ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం పత్తి కొనుగోళ్లపై రైతులు కన్నెర్ర చేశారు. కనీస మద్దతు ధర క్వింటా రూ.7,521 ఉండగా ఐదువేలకు మించి కొనుగోలు చేయకపోవడంతో కడుపు మండిన రైతులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం పత్తి మార్కెట్లో ధర్నా నిర్వహించారు. తొలుత పత్తి మార్కెట్లోకి వాహనాలు వెళ్లకుండా అడ్డుకున్నారు. గేటు ముందు భారీ ధర్నా నిర్వహించారు. తర్వాత మార్కెట్లోకి పెద్ద సంఖ్యలో వెళ్లిన కార్యకర్తలు, నాయకులు పత్తి కాంటాలను అడ్డుకున్నారు. సిపిఐ రైతు సంఘం నాయకులు ఏ రైతును పలకరించినా కన్నీటి పర్యంతం అవుతూ తమ వ్యధను వివరించారు. ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్లకు మించి దిగుబడి రావడం లేదని, అనేక వ్యయ ప్రయసాలకొచ్చి పత్తిని మార్కెట్కు తీసుకు వస్తే అడ్డంగా అడుగుతున్నారని వాపోయారు. క్వింటా ఐదు వేలకు మించి కొనుగోలు చేయడం లేదని తెలిపారు. మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభించిన నాటి నుంచి ఇంత వరకు ఒక్క రోజు కూడా మద్దతు ధర రూ.7,521 క్వింటా పత్తి కూడా కొనుగోలు చేయలేదని రైతులు తెలిపారు. రైతులు, సిపిఐ కార్యకర్తలు కాంటాలను నిలిపివేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ఎదుట బైఠాయించారు. వ్యవసాయ మార్కెట్లో కార్యకలాపాలు స్తంభించాయి.పత్తి కొనుగోళ్లలో దళారుల దందా పత్తి కొనుగోళ్లలో దళారుల దందా రైతులను తీవ్ర నష్టాలకు, కష్టాలకు గురి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. పత్తి మార్కెట్లో ఆందోళన చేస్తున్న రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దళారుల చేతిలో వ్యవసాయ మార్కెట్ బంధీ అయిందని సిసిఐ కీలు బొమ్మగా మారిందన్నారు. ఖమ్మం మార్కెట్లో ఇప్పటి వరకు ప్రైవేటు వ్యాపారులు 5,200 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే సిసిఐ కొనుగోలు చేసింది కేవలం 178 మెట్రిక్ టన్నులు మాత్రమేనని హేమంతరావు తెలిపారు. పత్తి ఎక్కువగా పండించే ప్రాంతాలలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలో 199700 ఎకరాలలో ఈ ఏడాది పత్తి పంటను సాగు చేశారని అతివృష్టి,అననుకూల వాతావరణ పరిస్థితులలో దిగుబడులు కనిష్ట స్థాయికి పడిపోయి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.రైతుల పరిస్థితి అమ్మబోతే అడివి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైందని, పత్తిని మార్కెటు తెస్తే క్వింటా నాలుగైదు వేల నుంచి కొనుగోలు చేయడం లేదని హేమంతరావు తెలిపారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఒక క్వింటా కూడా ఏడువేల రూపాయలకు మించి కొనుగోలు చేయలేదంటే రైతాంగం పట్ల ప్రభుత్వ వైఖరి అవగతమవుతుందన్నారు. సిసిఐలో దళారుల హవా కొనసాగుతుందని రైతుల వద్ద పత్తి కొనేందుకు కొర్రీలు పెడుతున్న సిసిఐ దళారుల వద్ద నుంచి కొనేందుకు ఎటువంటి పేచీలు పెట్టడం లేదన్నారు. పత్తి పండించే ప్రాంతాలలో సిసిఐ కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ఆశిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం మార్కెట్ లో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో పత్తి కొనుగోళ్లను అడ్డుకుంటామని హేమంతరావు హెచ్చరించారు.జెసి హామీతో ఆందోళన విరమించారు.పత్తికి గిట్టుబాటు ధర లభించేవిధంగా చర్యలు తీసుకుంటామని జెసి హామీ ఇవ్వడంతో సిపిఐ, రైతు సంఘం నాయకులు ఆందోళన విరమించారు. సిసిఐ కొనుగోలు కేంద్రాలు పెంచుతామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి రైతుల సమస్యలను వివరించారు. సిఐ దామాల రమేష్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర నాయకులు మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, నాయకులు అడపా రామకోటయ్య, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, అజ్మీర రామ్మూర్తి ,రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, పుచ్చకాయల సుధాకర్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వీరభద్రం,కూచిపూడి రవి, ఎసు, మల్లికార్జున్, శంకర్రావు, ఏనుగు గాంధీ, రామకృష్ణ, సాంబశివరెడ్డి, శశిధర్, శ్రావణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి మండల భువనగిరి పట్టణ ఆదర్శ రైతుల సమావేశం

**-రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కొత్త ఆదర్శ రైతుల ఏకగ్రీవ ఎన్నిక**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఆదర్శ రైతుల అధ్యక్షుడిగా మొలుగు లక్ష్మయ్య, ఉపాధ్యక్షురాలుగా ఒంగేటి నవనీత, ప్రధాన కార్యదర్శిగా కొండ సంధ్య, కార్యదర్శిగా మచ్చ భాస్కర్, కోశాధికారిగా కంచి లలిత, కార్యదర్శిగా బీస సంధ్య, కార్యవర్గ సభ్యులుగా రాంపల్లి చంద్రం, బండారు పోశయ్య, జానకిరామ్, గోపగోని మహేష్, మాటూర్ కృష్ణ, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మొలుగు లక్ష్మయ్యను మరియు కమిటీ సభ్యులను,పిసిసి డిలీట్ తంగెనపల్లి రవికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గతంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదర్శ రైతులను తీసుకుని రైతులకు మేలు చేసే విధంగా ఆ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. తెలంగాణ వచ్చినాక టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శ రైతులను తీసివేసి రైతులకు ఎంతో నష్టం చేసింది అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మెనీపేస్టులో ఆదర్శ రైతులను, తీసుకుంటామని హామీ ఇచ్చినది. అందుకుగాను ఆదర్శ రైతులను తీసుకొని రైతులకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఆదర్శ రైతులు ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ రూరల్ పరిధిలోని లక్ష్మిపురం గ్రామంలో పాతకోటి సైదులు అనే వ్యక్తి పురుగుల మందు తాగి మృతి చెందాడు. అతని వయసు 55 సంవత్సరాలు. హరిజన్ కులానికి చెందిన సైదులు గత సంవత్సరం నుండి ఆలగడప చెరువు వద్ద చేపల కాపలా కూలీగా పనిచేస్తున్నాడు. ఉదయం 6 గంటలకు కాపలా పనులు ముగించుకుని లక్ష్మిపురంలోని తన ఇంటికి చేరుకున్న సైదులు, ఊర్లో రామాలయం గుడి వద్దకు వెళ్లి ఉదయం 8:30 గంటలకు పురుగుల మందు తాగుతూ కనిపించాడు. గ్రామస్తులు అతడిని చూసి నివారించి, తక్షణమే 108 అంబులెన్స్‌లో మిర్యాలగూడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ సైదులు అక్కడే మృతిచెందాడు.మృతుడి భార్య 20 ఏళ్ల క్రితమే మృతి చెందగా, మూడు సంవత్సరాల క్రితం అతని చిన్న కుమారుడు కూడా మరణించాడు. ఒంటరిగా జీవించాల్సి రావడం, కుటుంబ బాధ్యతలు, తల్లడిల్లే పరిస్థితుల వల్ల మనస్తాపంతో సైదులు ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు భావిస్తున్నారు. సైదులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.యెలెందర్ అనే కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ప్రస్తుతం కేసు విచారణలో ఉందని మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై లోకేష్ తెలిపారు.

## సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో భద్రాచలంలో ధర్నా

**-నేషనల్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ నరాల సత్యనారాయణ**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
భద్రాచలంలో సఖి జాతీయ మహిళా మండలి సభ్యురాలు జమున, తన భర్త సూర్య ప్రకాష్ పై వంశీ అని త్రాగుబోతు,ఉన్మాది అర్ధరాత్రి 12 గంటలకు రాళ్లతో దాడి చేసి గాయపరచిన సంఘటనకు నిరసనగా మంగళవారం భద్రాచలంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జమున తన భర్త సూర్యప్రకాష్ పై విచక్షణ రహితంగా దాడి చేస్తున్న సమయంలో జమున, తన భర్త సూర్యప్రకాష్ మన సఖి నేషనల్ కమిటీ సభ్యులు అయిన కుంజా రమాదేవి,కొమరం సత్యవతి లకు ఈ విషయము తెలియజేయడం జరిగింది.మన నేషనల్ కమిటీ సభ్యులు కుంజా రమాదేవి,కొమరం సత్యవతి వెంటనే సంఘటన ప్రాంతానికి తరలి వెళ్లగా వారిపై కూడా వంశీ అనే త్రాగుబోతు,ఉన్మాది దాడి చేయడం జరిగింది.అర్ధరాత్రి 12 గంటలకు ఈ విధంగా దాడి చేయడం వల్ల అదృష్టవశాత్తు మన సోదరీమణులు ప్రాణాల నుంచి బయటపడడం జరిగింది.అటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించి జైలుకు పంపించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.మూడేళ్ల బాలికపై కూడా అత్యాచారాలు జరుగుతున్న కఠినంగా చట్టాలు భారతదేశంలో లేకపోవడం వల్ల వెంటనే మహిళలను రేప్ చేసిన వాళ్ళు,కిరాతకంగా చంపిన వాళ్ళు బయటకు వస్తున్నారు.పటిష్టమైన మహిళా చట్టాలు భారత దేశంలో రావాలి అని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.జమున అతని భర్త సూర్యప్రకాశ్ పై దాడి చేసిన వంశీ అనే ఉన్మాదిపై, తాగుబోతు బై భద్రాచలం పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయించి వారికి సఖీ జాతీయ మహిళా మండలి అండగా నిలబడడం జరిగింది మహిళలపై దాడి చేయాలన్న, మహిళలను కించపరిచే విధంగా ప్రవర్తించాలన్న పటిష్టమైన చట్టాలు వస్తేనే సమాజంలో మార్పు వస్తుంది.సింగపూర్లో,దుబాయిలో మహిళలపై దాడి చేసిన,రేప్ చేసిన వెంటనే పబ్లిక్ లో ఉరి తీసే చట్టాలు భారతదేశంలో కూడా రావాలి.ఇప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కొమరం సత్యవతి, కుంజా రమాదేవి,యాసమ్ ఈశ్వరమ్మ, సోడే రత్తమ్మ, హేమలత,కొమరం నిర్మల, జమున, దేవి,మాధురి,లక్ష్మీ బాయి,సుజాత, స్వరూప,మంగాదేవి,పిల్లి సంధ్య, షేక్ సాహిన్, ఇటికాల మాధవి,ఇంకా 60 మంది సోదరీమణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 2 నెలలు జైలు శిక్ష... రూ.2వేల జరిమానా విధించిన

**-జనగామ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఈ.సుచరిత...**



**రఘునాథపల్లి /తరంగాలు:**
2021 సంవత్సరంలో రామరాయుని బంగ్లా గ్రామానికి చెందిన గుళ్ళ కనకయ్య తండ్రి కిష్టయ్య (48) అను వ్యక్తిని మద్దెల ప్రజ్వల్ తండ్రి వెంకటేష్(21) అను వ్యక్తి కొట్టడంతో గుండ్ల కనకయ్య అనే వ్యక్తి తనకంటే చిన్నవాడు తనని కొట్టాడని మనస్తాపం చెంది పురుగుల మందు తాగి చనిపోయాడు. కనకయ్య భార్య బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రఘునాథపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.మంగళవారం ఈ కేసును విచారించిన జనగామ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ ఈ.సుచరిత కనకయ్య మృతికి కారకుడైన మద్దెల ప్రజ్వల్ కి రెండు నెలల జైలు శిక్ష తో 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించి నట్లు రఘునాథ్ పల్లి ఎస్ఐ నరేష్ తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# సర్పంచుల పెండింగ్ బిల్లులపై హరీష్ రావు డ్రామా

**-దొంగే దొంగ దొంగ అన్నట్టుంది**

**-పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్**



బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో సర్పంచులకు చేసిన పనులకు బిల్లులు చెల్లించక సర్పంచులు ఆత్మహత్య చేసుకునే స్థాయికి సర్పంచుల పరిస్థితి తీసుకొచ్చిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు సర్పంచుల బిల్లులను చెల్లించని పాపం నీది కాదా? ఇప్పుడు సర్పంచుల సమస్యలపై మాట్లాడే కనీస అర్హత నీకు లేదు.
బిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన చరిత్ర మీది కాదా? సర్పంచులతో బలవంతంగా ట్రాక్టర్లు, కోనిపించి, వాటి బిల్లులను గ్రామ పంచాయితిలపై మోపిన చరిత్ర మీది కాదా? అందిన కాడికి అప్పులు చేసి, ప్రభుత్వంపై, ప్రజలపై వేలకోట్ల అప్పులు మోపి, ఈరోజు మీరు చేసిన అప్పులకు, రేవంత్ రెడ్డి సర్కార్ కోట్ల రూపాయల వడ్డీ కడుతున్న మాట నిజం కాదా?బిఆర్ఎస్ పార్టీ తమ ఉనికి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే ధ్యేయంగా పెట్టుకున్న బారాస నాయకులు. పదేళు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో పునర్ ఆలోచించుకోవాలి. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బారాస నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు. ప్రజల, రైతుల, సబ్బండ వర్గాల మద్దతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదని, ప్రజల ఆశీర్వాదంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని ముదిగొండ శ్రీకాంత్ అన్నారు.

# సన్న దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన బిజెపి




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జిల్లా కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపుమేరకు ఆత్మకూరు(ఎం) మండల భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. మండల కేంద్రాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి సన్న దొడ్డు వడ్లకు క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని కౌలు రైతులకు 15 వేల రూపాయలు ప్రకటించాలని షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని రైతులకు రైతుబంధు వెంటనే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అనంతల పాండురంగారెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా స్పోకెన్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడిసాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య, భూతు అధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి, మజ్జిగ నరేష్, పరకాల రాంబాబు, బొంత కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దేశవాళీ ఎద్దు జాతులను అంతరించిపోకుండా కాపాడుకోవాలి

**-శ్రీ సరస్వతి వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం,భూమిపుత్ర ఫౌండేషన్**

**-బొబ్బాల ప్రతాపరెడ్డి ,ఒడపల్లె వినయ్,బండి రజనీకాంత్ యాదవ్**





**తరంగాలు /పర్వతగిరి:**
శ్రీ సరస్వతి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం పర్వతగిరి మరియు భూమీపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశి ఎద్దు విశిష్టత తెలియజేయుటకు వృషభోత్సవం పేరుతో ఎద్దుల సంబరాలను పర్వతగిరి మండల కేంద్రంగా నిర్వహించడం జరిగింది. దీనిలో బూర్గుమల్ల , గ్రామస్తులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు ఎద్దులు వాటి వ్యవసాయంలో అవి చేసే సహాయం గురించి వివరంగా తెలుసుకున్నారు. దేశీ ఎద్దు (వృషభం) అంతరించిపోతున్నాయని జీవితాంతం రైతుకు వ్యవసాయంలో సహాయంగా ఉంటూ తోడ్పడిన ఎద్దులను కబేలాలకు తరలించవద్దని వాటిని సంరక్షించి ఆజన్మాంతం పరిరక్షించవలసిందిగా తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి రైతు వ్యవసాయదారుల పరస్పర సహకార సంఘం సభ్యులు సిబ్బంది,భూమిపుత్ర ఫౌండేషన్ చైర్మన్,సిబ్బంది,వారాహి ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం మైనారిటీ ల సమస్యలపై డిప్యూటీ డైరెక్టర్ కె.సత్యనారాయణకు వినతి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఖమ్మం జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ ముస్లిం మైనారిటీ ల సమస్యల పై సమ్మాన్ ఎన్జీవో (సొసైటీ ఫర్ ఆల్ మైనారిటీస్ అభివృద్ధి మరియు న్యాయ్) వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్, సభ్యుల భేటీ ,వినతి పత్రం సమర్పించారు. అనంతరం సత్యనారాయణ తో ఎన్నో అంశాలు,సమస్యల పై చర్చించడం జరిగింది.ముఖ్యంగా జిల్లా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాల్సింది గా ఎన్నో యేండ్ల నుండి కమిటీ ఏర్పాటు కాకపోవడం శోచనీయం అని అడ్వకేట్ సాదిక్ షేక్ విస్మయం వ్యక్తం చేశారు.రాష్ట్ర ద్వితీయ భాష అయిన ఉర్దూ భాషా పరిరక్షణ,ఉర్దూ మీడియం ఇంటర్ డిగ్రీ కాలేజి స్థాపన చేయాల్సింది గా డిమాండ్ చేశారు.ఖమ్మం కార్పోరేషన్ లో ఎక్కువ గా స్వయం ఉపాధి మీద ఆధారపడి బ్రతికే కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయి ముఖ్యంగా తోపుడు బండ్ల పండ్ల వ్యాపారం, పూలు కూరగాయల వ్యాపారం, పాన్ షాప్, సైకిల్ షాప్, మెకానిక్ షాప్ చాయ్ డబ్బాల మీద ఆధారపడే వారే ఎక్కువ కావున వారిని ప్రైవేట్ ఫైనాన్షియర్ ల బారి నుండి కాపాడటానికి 100% సబ్సిడీ లోన్స్ తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఖమ్మం కు అత్యధిక బడ్జెట్ తో రిలీజ్ చేయించాలి అని సాదిక్ షేక్ కోరారు. పెరుగుతున్న జనాభా రీత్యా పాత షాదిఖానా సరిపోగా రిపేర్ల బూత్ బంగ్లా గా మారింది అని బాధను వెల్లబుచ్చారు.ప్రతి సారి చిన్న చిన్న రిపేర్లు చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు పూర్తి స్థాయి లో లిఫ్ట్ కొత్త అంతస్తు,సెల్లార్ పార్కింగ్ తో రేనోవేశన్ చేయాలని కోరారు...తెరాస హయం లో హడావుడి చేసిన కొత్త షాదిఖానా ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో రాలేదు అని ఆశ్చర్యం వెలిబుచ్చారు.వెంటనే గౌరవ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని సమ్మాన్ ఎన్జీవో తరఫు నుండి ప్రత్యేక డిమాండు చేశారు.ప్రకాశ నగర్,బల్లెపల్లి,తదితర ప్రాంతాల్లో ఖబ్రిస్తాన్ లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని గుర్తు చేశారు,గాంధీ చౌక్ ఈద్గా,గొల్లగూడెం ఈద్గా ప్రహరీ గోడలు నిర్మించి రక్షణ కల్పించి వాటిని అభివృది చేయాల్సింది గా సాదిక్ షేక్ కోరారు.అర్బన్ తహసిల్దార్ కలెక్టర్ పర్యవేక్షణ లో ఉన్న పాత షాదిఖానా ను ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీకి డైరెక్ట్ మేనేజ్మెంట్ గా ఇవ్వాలని కోరారు ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఎన్నో అంశాలను ప్రస్తావించగా అన్నిటికీ సానుకూలంగా స్పందించిన డిఎండబ్ల్యూ సత్య నారాయణ ఒక్కో అంశం ను దశల వారీగా పరిష్కరిస్తాం అని హామీ ఇవ్వడం జరిగిందని లిఖితపూర్వకంగా సమ్మాన్ ఎన్జీవో తరఫు నుండి దరఖాస్తు కూడా సమర్పించడం జరిగింది.అని సమ్మాన్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్ ముఖంగా తెలిపారు.జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి లో నేటికీ ఖమ్మం ముస్లిం మైనారిటీ నాయకులకు సముచిత స్థానం పదవుల్లో కల్పించకపోవడం కూడా ఎంతో బాధాకరం అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జరిగి సంవత్సర కాలం కావస్తున్న ముస్లిం సమాజానికి అభివృద్ధి మరియు సంక్షేమం లో ఏం చెప్పుకోదగిన గొప్పలు జరగలేదు అని,అన్యాయాన్ని, ఉదాసీనత ను ఎత్తి పరిస్థితుల్లో సహించేది ఉండదు ప్రభుత్వం వైఖరి నీ బట్టి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుంది అని పేర్కొన్నారు.ఈ భేటీలో సయ్యద్ అబూ బకర్ సుల్తాన్,యూనుస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రూ అప్ చార్జీలు ఉపసంహరించాలి.




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
జగ్గయ్యపేట : అదనపు ఇంధన చార్జీల పేరిట విద్యుత్ వినియోగదారులపై మోపిన ట్రూ అప్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని జగ్గయ్యపేట భారత కమ్యూనిస్టు పార్టీ(సి పి ఐ ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డిపో సెంటర్ లో ఉన్న విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు లు మాట్లాడుతూ అదనపు ఇందనం చార్జీల పేరిట ట్రూ అప్ భారం ప్రతిపాదిస్తూ మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు నోటిఫికేషన్లు జారీ చేయడం అన్యాయం అన్నారు. ఇటీవల వేసిన 6,072 కోట్ల ట్రూ అప్ భారం ఇంకా అమలులోకి రాకముందే అంతకు రెట్టింపు భారాన్ని అదనంగా ప్రజలపై మోపడం దారుణం అన్నారు. మొత్తం కలిపి ప్రజలపై 17 వేల కోట్ల రూపాయలు భారం మోపడం శోచనీయమన్నారు.దీని ప్రకారం యూనిట్ విద్యుత్తుకు గరిష్టంగా రెండున్నర రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీలను పెంచమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దారుణంగా మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వాల తప్పుడు విధానాల వల్ల మరియు అవినీతి అక్రమాలకు ప్రజలను బలి చేయటం తగదని, ప్రభుత్వాలు చేస్తున్న తప్పులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరితమైన ట్రూ అప్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రజలపై మోపిన17 వేల కోట్ల రూపాయల ట్రూ అప్ భారాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే ప్రజల నుండి ఆగ్రహన్ని చవిచూడాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు మా శెట్టి రమేష్ బాబు,పోతుపాక వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా, సిపిఐ నాయకులు భోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ ను వేదిస్తున్న అంబారుపేట సంచివాలయం ఏఎన్ఎం పై చర్యలు తీసుకోవాలి ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ కమల డిమాండ్.




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
నందిగామ మండలం లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మధ్యాహ్నం ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ లింగాలపాడు పీహెచ్సీ పరిధిలో అంబారుపేట వెల్నెడ్ సెంటర్లో వనజ నాగమణి అనే ఆశ వర్కర్లు గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని ఐదు సంవత్సరాల నుండి అంబారుపేట ఏఎన్ఎం గారైన ఎస్ విజయ్ కుమారి ఆశా వర్కర్లను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ సమస్యపై అనేకసార్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారని అయినా సమస్య పరిష్కారం కాలేదని కంఠతూర్పు చర్యగా ప్రాథమిక విచారణ జరిపి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా కమిటీ వెంటనే ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి పూర్తి విచారణ జరిపి సంబంధిత ఏఎన్ఎం పై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. లేనిపక్షంలో అక్టోబర్ 18 వ తేదీ తర్వాత ఏ రోజు నిండు అయినా లింగాలపాడు పీహెసీ పరిధిలోని ఆశలు తమ విధులను బహిష్కరించి ఆందోళన చేస్తారని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీల్లో భాగంగా ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని. రిటైర్మెంట్ బెనిఫిట్స్ మెడికల్ మేటర్నిటీ సెలవులు సాధారణ సెలవులు రికార్డులు నాణ్యమైన ఫోన్లు సిములు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని. వయోపరిమితి పెంచాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం. నవంబర్ 18 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని. ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కటారపు గోపాల్ మరియు సిఐటియు నాయకులు కరి వెంకటేశ్వరరావు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు వనజ, తిరుమల దేవి, నాగమణి,కవిత, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కు దీటుగా వరంగల్ అభివృద్ధి







-2050- విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం
-వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి
-యుద్ధప్రాతిపదికన వరంగల్ ఎయిర్ పోర్ట్ పనులు
-వరంగల్ అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం
-రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు,వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్ :** గొప్ప చారిత్రిక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు,వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్.సి.హెచ్.ఆర్.డీ లో వరంగల్,హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్,వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,మెగా టెక్స్‌టైల్ పార్క్,మామునూరు ఎయిర్‌పోర్ట్,ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి



పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు.41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు,రెండవ దశలో 11 కిలోమీటర్లు,మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని,వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుకుపోయిన పూడికను తీయాలని , ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని,ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని



అధికారులకు సూచించారు.ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు.మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్దానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య,వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,శాసనసభ్యులు కడియం శ్రీహరి,రేవూరి ప్రకాశ్‌రెడ్డి,కె.నాగరాజు, నాయిని రాజేందర్ ,సిఎం ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి,ఎం.ఎ.యూ.డి. ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, రోడ్లు,భవనాల కార్యదర్శి శ్రీమతి హరిచందన,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా. సత్యశారదా ,పి.ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పులను విమర్శించే హక్కు మీడియా కు ఉంది

-సుప్రీంకోర్టు



**తరంగాలు/ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** న్యూఢిల్లీ: కోర్టులు ఇచ్చే తీర్పులను నిష్పక్షపాతంగా విమర్శించే హక్కు మీడియాకు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కైన భావప్రకటనా స్వేచ్ఛలో ఇది భాగమేనని తెలిపింది. తీర్పులను సహేతుకంగా విమర్శించటం నేరం కాదని, అదొక హక్కని పేర్కొంది. న్యాయమూర్తులతో సహా ఎవరూ లోపరహితులు కాదని... సద్విమర్శలను ప్రోత్సహించాలని తెలిపింది. కేంద్ర మానవవనరుల మంత్రి కపిల్ సిబాల్, ప్రముఖ ఆంగ్ల దినపత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆ పత్రికా విలేకరిలపై దాఖలైన కోర్టు ఉల్లంఘన కేసుపై శుక్రవారం విచారణ జరిపినసుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది. 1995లో న్యాయవాదిగా ఉన్న సిబాల్.న్యాయవ్యవస్థలో పేరుకుపోయిన అవినీతిపై టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒకవ్యాసం రాశారు. దానిపై కోర్టు ఉల్లంఘన కేసు నమోదైంది.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

-జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ




**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు నర్సంపేట మొదటి స్ధానంలో ఉన్నందుకు గాను మహిళలను బలోపేతం చేసి ఇంకా ముందంజలో ఉండాలని వారికి జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా మహిళా కాంగ్రెస్ సభ్యురాలు కచ్చితంగా మహిళా సభ్యత్వం చేయించుకోవాలని కర్నాటి పార్వతమ్మ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ, బ్లాక్ కమిటీ,మండల కమిటీ, సిటీ కమిటీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పవర్ భూములను పరిశీలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.



**తరంగాలు/ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** పల్నాడు జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన.వేమవరంలో సరస్వతి పవర్ భూములు పరిశీలించిన పవన్.. గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా భూములు అమ్మారు.. భయపెట్టి, దాడులు చేసి పట్టా భూములు లాక్కున్నారు.. భూములు ఇవ్వబోమన్న వారిపై పెట్రోల్ బాంబులు వేశారు.. మెత్తగా ఉంటే ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

# హెూంమంత్రి అనిత కీలకవ్యాఖ్యలు.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు పెరిగాయిఆర్థిక, రాజకీయ, గంజాయి ముసుగులో..అనేక ఉన్మాదాలు జరుగుతున్నాయి-హెూంమంత్రి అనితనేరస్తులు దొరక్కుండా అప్‌డేట్ అవుతున్నారుమా ముందు చాలా టాస్క్‌లు ఉన్నాయి-అనిత జిల్లాకో సోషల్‌మీడియా పీఎస్ ఏర్పాటు చేసే యోచనఅప్పాను కూడా నిర్మించుకోలేని పరిస్థితి ఉందిలా అండ్ ఆర్డర్‌ను పటిష్టం చేయాలి-హెూంమంత్రి

# కుల గణనలో బీసీలంతా పాల్గొనాలి

-ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసిన సీఎంకు కృతజ్ఞతలు
-బైరి రవికృష్ణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** హన్మకొండ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ మాట్లాడుతూ నవంబర్ 6 నుండి 21 వరకు తెలంగాణ రాష్టం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న సమగ్ర కులగణనలో బీసీలంత స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.బీసీలకు రిజర్వేషన్ల పై ప్రత్యేక కమిషన్ నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని అన్నారు.నేటి నుండి చేపట్టనున్న కుల గణనలో బీసీలంతా ఎలాంటి సందేహాలకు, అపోహలకు తావు



లేకుండా స్వచ్ఛందంగా పాల్గొని అధికారులు అడిగే దాదాపు 75 ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు మీ యొక్క కులం, ఉపకులం వివరాలను కచ్చితంగా తెలియజేయ్యాలని పిలుపునిచ్చారు. అలాగే కులగణన సర్వే ఒక నెలలో పూర్తి అయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, ఒబీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్,బీసీ మహిళ నాయకురాలు మాధం పద్మజ దేవి, మాదిశెట్టి అరుంధతి,బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసగాని అశోక్ గౌడ్,పంజాల మధు,దాడి రమేష్ యాదవ్,కాశెట్టి రాజేష్, గూడురు బాలాజీ తదితరులు పాల్గొన్నారు

తరంగాలు Tharangalu Daily News Paper

# సమన్వయంతో పనిచేసి "ప్రజలకు ఉన్నతమైన సేవలందించాలి"

**-ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును పాటించాలి**

**-జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రభుత్వం సూచించిన నిర్దేశాలకు అనుగుణంగా ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించి ,జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు సూచించారు.మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంగెంలలో పర్యటించి ఆశా డే కార్యక్రమం రివ్యూ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును పాటించి సమయభావనతో పని చేయాలని తెలిపినారు. సాధారణంగా ప్రజలు మన సేవలపై ఆధారపడి ఉంటారు కాబట్టి వారిని నిర్లక్ష్యం చేయకుండా సేవలందిస్తూ,ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ,వారిని ఆరోగ్యపరంగా,ఆర్థికపరంగా, మానసికపరంగా ఎలాంటి సమస్య లేకుండా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ సంక్రమిత వ్యాధులు ,అసంక్రమిత వ్యాధులు,మాతా శిశు సంరక్షణ సేవలందించినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి మనమంతా సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు రమ్య,వంశీకృష్ణ, పల్లె దవాఖాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,డి పి హెచ్ ఎన్ ఓ జ్ఞాన సుందరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతీ ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి-ఎమ్మెల్యే బిఎల్ఆర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** నల్గొండ జిల్లా కేంద్రంలో స్టేట్ సివిల్ సప్లై కమిషనర్ డి.ఐస్ చౌహాన్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు జెసి తో సమావేశం అయిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అవసరమైన మేరకు మండలాల్లో నూతన ఐ కె బి సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.రైస్ మిల్లులలో రైతులకు తగిన గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## తెలంగాణ పద్మశాలి సంఘంలో కొత్త స్ఫూర్తి..

**-రాపోలు వెంకటేశ్వర్లుకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన వల్లకాటి రాజ్ కుమార్, ప్రెస్ క్లబ్‌లో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన పద్మశాలి నాయకుడు రాపోలు వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సంధర్భంగా రాపోలు వెంకటేశ్వర్లు తన ఎన్నికకు సహకరించిన సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పద్మశాలీల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తానని, వారి సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## తెలంగాణ రాష్ట ఫోటో వీడియో గ్రాఫర్ ఉపాధ్యక్షులు గా మర్రి ఎలియాస్

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ కు మర్రి ఎలియాస్ ఉపాధ్యక్షులుగా నియమించబడటం పట్ల మిర్యాలగూడ పట్టణ ప్రజలతో పాటు ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు ఆనందంగా స్పందించారు. రాష్ట్ర స్థాయిలో ఈ కీలకమైన పదవిని అధిరోహించడం పట్ల తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ తరపున మర్రి ఎలియాస్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.మర్రి ఎలియాస్ మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ లో సీనియర్ ఫోటోగ్రాఫర్ గా సుపరిచితులై, జిల్లా యూనియన్ లో అనేక సేవలు అందించారు. నల్గొండ జిల్లాలో ఫోటోగ్రాఫర్ కమ్యూనిటీకీ సేవలు అందిస్తూ, తన ప్రతిభతో పేరు తెచ్చుకున్న ఎలియాస్ సేవలను గుర్తించి రాష్ట్ర యూనియన్ ఈ పదవి ఇచ్చినందుకు ఆనందంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎలియాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ యూనియన్ లో సేవలు చేయడం గౌరవంగా భావిస్తున్నాను. ఈ పదవి బాధ్యతగా తీసుకొని యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తాను అని పేర్కొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సదస్సుకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు ర్యాలీగా బయలుదేరి మాదిగలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామజికంగా వెనుకబాటుకు రాజకీయ పార్టీలు ఆవలంబిస్తున్న విధానాలపై చర్చ అలాగే భవిషత్ కార్యాచరణ ప్రకటన కొరకుతేది:05-11-2024 మంగళవారం నాడు హైదరాబాద్ హబ్సిగూడ సుప్రభాత్ హెూటల్ ఉదయం. 11:గంటలకు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిధులు మేడి పాపన్న, పాల్గొనిమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ కాకుండా మాదిగలను అనిచివేస్తూ దొరల రాజ్యం లో ఉన్నటువంటి విధి విధానాలపై రేపు జనవరిలో జరగబోయే చలో హైదరాబాద్ హాలో మాదిగ కార్యక్రమాన్ని చేపట్టాలని మాదిగల దమ్ముంటే చూపించి మా హక్కులు మాకు కావాలని ఏబిసిడి వర్గీకరణ అయ్యేంతవరకు ఉద్యమం ఆగదని బిజెపికి పార్టీకి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని మాట్లాడారుఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసి దాస్, నూక మండలానికి పంగు కాశయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుగూరి పౌలు, నగేష్ రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ఇంద్రపల్లి శ్రీనివాస్, దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సత్యం, వేములపల్లి మండల అధ్యక్షుడు వల్లపు దాస్ కిరణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండించిన బాసాని గిరి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ బీసీ సభలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. బీసీ సభకు హాజరైన ఆయన, బీసీల సమస్యలపై కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బిఎల్ఆర్)ను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చివరి ఓసి ఎమ్మెల్యే' మరియు 'చివరి ఓసి ముఖ్యమంత్రి'గా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.ఈ వ్యాఖ్యలపై బాసాని గిరి స్పందిస్తూ, బీసీ సభలో బీసీల హక్కుల కోసం, బీసీ కమిషన్ ఏర్పాటుకు మరియు బీసీ చైర్మన్ నియామకంపై చర్చించాల్సిన అవసరం ఉంది. కాని బిఎల్ఆర్ మద్దతుతోనే ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న, అలాంటి ప్రతినిధులపై విమర్శలు చేయడం అసంబద్ధం, అని అన్నారు.ఇటువంటి పదజాలం ఉపయోగించడం సభకు తగదని, ముఖ్యమంత్రి మరియు బిఎల్ఆర్‌పై చేసిన వ్యాఖ్యలు చివరి ఓసి ఎమ్మెల్యే మరియు చివరి ఓసి ముఖ్యమంత్రి అని మాట్లాడడం అసభ్యంగా ఉన్నాయని గిరి తీవ్రంగా విమర్శించారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టే విధంగా మాట్లాడటం మానుకోవాలి, అని బాసాని గిరి అన్నారు ఈ కార్యక్రమంలో తాడూరి నాగేందర్, ఎల్పటి సందీప్ ,పొలాస శీను, బాసాని మల్లేష్, పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** మండల కేంద్రం లో నాగుల చవితి వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు స్థానిక శివాలయంలో గల పుట్టకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసారు.మహిళలు పవిత్రమాసంగా కొలిచే కార్తీక మాసంలో వచ్చే శుక్ల పక్ష చవితిరోజున నాగుల పంచమీ వేడుకలను నిర్వహిస్తారు.సకల దోషాలుతొలగిపోవాలని, ముఖ్యంగా సర్పదోషాలు తొలగిపోవాలని,సంతాన సౌభాగ్యంను పొందాలని,పాడి పంటలు సుభిక్షితంగా ఉండాలని నాగదేవతను ప్రార్థించి పుట్టలో పాలు పోసే కార్యక్రమాలు చేసారు.ఈ కార్యక్రమంలో సుమరు 20 మంది మహిళలు.. పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యాలయంలో మౌన ప్రదర్శన..


**-ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కార్యకర్తలు**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవంబర్ 3న జరిగిన బీసీ గర్జన సభలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ కార్యకర్తలు మౌన ప్రదర్శన చేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ కార్యకర్తలు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. వారు పార్టీకి చెందిన ముఖ్యనేతలపై చేసిన అసభ్యపూరిత వ్యాఖ్యలపై మండిపడుతూ తక్షణమే పార్టీ అధిష్టానం స్పందించి తీన్మార్ మల్లన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల మౌన నిరసన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ హరిబాబును సన్మానించిన

**-మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్**



**తరంగాలు /కాజీపేట:** కాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన కట్ట హరిబాబు బిఎస్ఎఫ్ బెటాలియంలో కానిస్టేబుల్ గా ఉద్యోగం నిర్వహించి రిటైర్మెంట్ అయ్యాడు. మంగళవారం తన సొంత గ్రామమైన మడికొండకు చేరుకున్న సందర్భంగా హరిబాబు ను మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ శాలువతో సన్మానం చేసి,ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుర్ల మోహన్, కళ్లెం నరసయ్య,చంటి,సామెల్, అప్పి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్థాయి యోగా పోటీలకు కట్ర్యాల విద్యార్థిని ఎస్.శృతి



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** ఈనెల 4వ తేదీన జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్ 17 యోగ బాలికల విభాగంలో కట్రాల పాఠశాలలో చదువుతున్న ఎస్.శృతి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీధర్,ఫిజికల్ డైరెక్టర్ ఎస్జిఎఫ్ఐ వర్ధన్నపేట జోన్ సెక్రటరీ గుగులోతు సోమన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈనెల 7వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి వరంగల్ జిల్లా కెమిస్ట్రీ భవన్ పోచం మైదాన్ లో జరిగే పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి శృతి ని పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని,విద్యార్థులు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్,గ్రామ ప్రజలు అభినందించారు.